ప్రజాశక్తి

శుక్రవారం 31 జనవరి 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

రూ.182.31 కోట్లతో జడ్‌పి బడ్జెట్ ఆమోదం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా పరిషత్ 2025-26 సంవత్సరపు బడ్జెట్‌ను రూ.182.31 కోట్లతో పాలకవర్గం ఆమోదించింది. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన గురువారం మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ సమావేశ హాలులో జరిగింది. ఈసమావేశంలో 2025-26 సంవత్సరపు బడ్జెట్ ప్రారంభ నిల్వ రూ.172.02 కోట్లుగా, 2025-26 సంవత్సరపు ఆదాయం అంచనా రూ.1310.54 కోట్లుగా, 2025-26 సంవత్సరపు వ్యయం రూ.1300.24 కోట్లుగా చూపారు. ముగింపు నిల్వ రూ.182.31 కోట్లతో బడ్జెట్ అంచనాలను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక సభలో ప్రవేశపెట్టగా, సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో జడ్‌పి చైర్‌పర్సన్ హారిక మాట్లాడుతూ సమావేశాల్లో సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారంపై అధికారులు దష్టి సారించాలని సూచించారు. శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకట రమణ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంత మండలాల్లో మంచినీటి సౌకర్యం కల్పన, సరఫరా మెరుగుదలకు నిధులు కేటాయించాలని కోరారు. తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు గ్రామీణ ప్రాంత ప్రజల తరుపున సభ్యులు లేవనెత్తిన అంశాలను జిల్లా అధికారులు పరిష్కరించాలన్నారు. ఒకే సమస్య పలుమార్లు తదుపరి సమావేశాల్లో చర్చకు రాకుండా చూడాలన్నారు. గన్నవరం జడ్‌పిటిసి సభ్యులు అన్నవరపు ఎలిజబెత్ రాణి, మాట్లాడుతూ సాంఘిక సంక్షేమానికి, స్త్రీ సంక్షేమానికి నిధులు పెంచాలని కోరారు. వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజాప్రతినిధులు రోడ్లు, భవనాల నిర్వహణను మెరుగుపర్చాలని కోరారు. గ్రామీణ మంచినీటి సరఫరాకు సంబంధించి వివిధ సమస్యలను లేవనెత్తారు. అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె.కన్నమ నాయుడు, ఆర్‌డిఒ కె.స్వాతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు రక్షణకు ఉధృత పోరాటాలు

- జాతా సభల్లో సిపిఎం నేతల పిలుపు
- కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల మీదుగా సాగిన 'విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ' జాతా
- ఘన స్వాగతం పలికిన శ్రేణులు

విజయవాడ లెనిన్ సెంటరుకు చేరుకున్న జాతాలో నేతలు సిహెచ్.నర్సింగరావు, సిహెచ్.బాబూరావు, యు.రామస్వామి, డి.వి.కృష్ణ, డి.కాశీనాథ్ తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : సిపిఎం రాష్ట్ర 27వ మహాసభ సందర్భంగా ఈనెల 28న విశాఖలో బయలుదేరిన "విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణ జాతా" గురువారం కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల మీదుగా సాగింది. భీమవరం నుండి బయలుదేరిన జాతా కృత్తివెన్ను మీదుగా కృష్ణాజిల్లాలోకి ప్రవేశించి బంటుమిల్లి మీదుగా మచిలీపట్నం చేరుకుంది. తొలుత జాతాకు మచిలీపట్నం జిల్లా పరిషత్ సెంటర్లో సిపిఎం శ్రేణులు ఘన స్వాగతం స్వాగతం పలికాయి. అక్కడ నుండి ప్రధాన రహదారి మీదుగా కోనేరు సెంటర్‌కు చేరుకుంది. అనంతరం (మిగతా 2లో)

మచిలీపట్నంలో జాతాకు స్వాగతం పలుకుతున్న సిపిఎం నేతలు వై.నరసింహారావు, మాదల వెంకటేశ్వరరావు, శీలం నారాయణరావు, బి.సుబ్రహ్మణ్యం తదితరులు

అభివృద్ధికి నోచని రాజధాని

- 15 గ్రామాల్లో తాగునీటి సమస్య
- స్థానికులకు ఉపాధి, ఉద్యోగావకాశాలు నిల్
- నిర్మాణ పనుల్లో అంతా ఇతర రాష్ట్రాలవారే
- పైపై మెరుగులు, ఆర్భాటపు ప్రచారంతో సరి
- అంతర్గత అభివృద్ధిపై దృష్టి సారించని ప్రభుత్వం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర రాజధాని అమరావతి ప్రాంత ప్రజల సమస్యలపై సిపిఎం దృష్టి సారించింది. రాజధానిగా అమరావతి ప్రాంతాన్ని ప్రకటించి సుమారు పదేళ్లవుతున్నా ఇంత వరకు ఆ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు సమకూరలేదు. 29 గ్రామాల బయట భారీ నిర్మాణాలు చేపట్టారే గానీ గ్రామాల్లో అంతర్గతంగా ఉన్న అనేక సమస్యలపై అధికార యంత్రాంగం ఏమాత్రం దృష్టి సారించడం లేదు. కూతవేటు దూరంలో కృష్ణా నది ఉన్నా 29 గ్రామాలకుగాను 15 గ్రామాల్లో తాగునీటి సమస్య ఉంది. సైడు కాల్వలు, డ్రైన్లు సరిగా లేవు. భారీ వర్షం కురిస్తే ముంపు సమస్య వెంటాడుతోంది. అంతర్గత రహదారులు మెరుగుపడలేదు. 2014 నుంచి 2019 వరకు నామమాత్రంగా పనులు జరిగినా 2019 నుంచి 2024 వరకు గ్రామాల్లో చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదు. ఇప్పటికీ రాజధాని గ్రామాల్లో యువతకు ఉపాధి లేదు. భూములు త్యాగం చేసిన రైతులకు10 ఏళ్లుగా కౌలు మాత్రం ఇస్తున్నారే తప్ప వారి పిల్లలకు ఇంత వరకు ఉద్యోగాలు రాలేదు. ఇప్పటికి స్థానికులు విద్యా, ఉద్యోగాలు, ఉపాధి కోసం నిత్యం గుంటూరు, విజయవాడ, మంగళగిరి తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. రాజధాని గ్రామాల మహిళలకు కొంతమంది నాలుగో తరగతి ఉద్యోగులుగా మాత్రమే ప్రైవేటు యూనివర్సిటీల్లో పనిచేస్తున్నారు. అంతే తప్ప శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వ కొలువులు లేవు. రాజధాని ప్రాంతంలో జరిగే నిర్మాణాల్లో స్థానికులకు అవకాశం కల్పించడంలేదు. కాంట్రాక్టు సంస్థలన్నీ ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులను వినియోగిస్తున్నాయి. ఒరిస్సా, బీహార్, తెలంగాణ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు వారిని వివిధ నిర్మాణాల్లో కాంట్రాక్టు సంస్థలు వినియోగిస్తున్నాయి. అలాగే రాజధాని ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని స్థానికులు రైతులు కోరుతున్నారు. సిఆర్‌డిఎ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు, మున్సిపల్ కార్మికులతో సమానంగా జీతభత్యాలు ఇవ్వడం లేదని పలు మార్లు ఆందోళనలు చేశారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు ఆ స్థలాలకే పట్టాలు ఇవ్వాలని, ఇల్లు లేని వారందరికీ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే రాజధానికి సంబంధించి ఇప్పటి వరకు శాశ్వతంగా చిరునామా, పిన్ కోడ్, ఎస్‌టిడి, ఐఎస్‌డి కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం ప్రకటించ లేదు. రాజధాని అమరావతి స్థానంలో మూడు రాజధానులు ఏర్పాటు ప్రతిపాదనతో గత వైసిపి ప్రభుత్వం 2019 నుంచి 2024 వరకు ఎటువంటి అభివృద్ధి లేకుండా నిర్వీర్యం చేసిన నేపథ్యంలో ఇలా మరోసారి జరగకుండా కేంద్ర ప్రభుత్వం చట్టం తెచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం వత్తిడి తేవాలని రాజధానికి భూములిచ్చిన రైతులు కోరుతున్నారు.

కేంద్ర బడ్జెట్లో రాజధానికి నిధులు కేటాయించాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్
- 'రాజధాని నిర్మాణం - రాష్ట్రాభివృద్ధి' జాతా ప్రారంభం

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్ : విభజన హామీ చట్ట ప్రకారం రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే బడ్జెట్లో నిధులు కేటాయించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో నెల్లూరులో జరిగే సిపిఎం రాష్ట్ర 27వ మహాసభ సందర్భంగా "రాజధాని నిర్మాణం - రాష్ట్రాభివృద్ధి"పై ఆ పార్టీ ఆధ్వర్యాన చేపట్టిన జాతాను ఆయన గురువారం తాడేపల్లిలో జెండా ఊపి ప్రారంభించారు. ఈజాతా ఉదయం తాడేపల్లి నుండి ప్రారంభమై మంగళగిరి, తుళ్లూరు, తాడికొండ, పెదకాకాని మీదుగా గుంటూరు చేరింది. శుక్రవారం నారాకోడూరు, తెనాలి, పొన్నూరు, బాపట్ల, చీరాల, ఒంగోలు మీదుగా నెల్లూరులో సిపిఎం రాష్ట్ర మహాసభ (మిగతా 2లో)

రాజధాని ప్రాంతం తుళ్లూరు సాగుతున్న సిపిఎం జాతా

అంతర్ జిల్లా దొంగ అరెస్టు

ప్రజాశక్తి - విజయవాడ : దొంగతనం కేసులో అంతర్ జిల్లా పాత నేరస్థుడిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుండి రూ.9 లక్షల విలువైన 115 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.9,400 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈనెల 23వ తేదీన విజయవాడ బెంజిసర్కిల్ వద్ద హైదరాబాద్ వెళ్లేందుకు ఓ ప్రయాణీకురాలు బస్సు ఎక్కింది. తనతో పాటు తెచ్చుకున్న లగేజీ బాగ్‌ను బస్సు సైడ్ ర్యాక్ పెట్టి బస్సు సీట్‌లో ఆమె కూర్చుంది. గుర్తు తెలియని వ్యక్తులు ఆమెతో ప్రయాణం చేసి ఆమె నిద్రిస్తున్న సమయంలో ఆ బాగ్‌ను దొంగిలించారు. బాగ్‌లో సుమారు 200 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.20 వేల నగదు ఉన్నాయి. బాధితురాలు విజయవాడ కష్ణలంక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి విచారించారు. ఈ కేసులో నిందితుడైన ప్రకాశం జిల్లా దర్శికి చెందిన తాతపూడి తెల్లరాజ అలియాస్ రాజును విజయవాడ వన్‌టౌన్లో అరెస్టు చేశారు. ఇతని పై హైదరాబాద్, గుంటూరు, విజయవాడలో సుమారు 10 కి పైగా కేసులు ఉన్నాయి.

పోలీసులు స్వాధీనం చేసుకున్న నగలు, చిత్రంలో అరెస్టయిన నిందితుడు (ముసుగు వేసుకున్న వ్యక్తి)

1న విజయవాడలో జాబ్‌మేళా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎన్‌టిఆర్ వికాస ఆధ్వర్యాన ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం 9 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు వికాస కేంద్రం ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ కలెక్టరేట్ లోని ఎన్‌టిఆర్ వికాస కార్యాలయంలో జరిగే ఈ జాబ్‌మేళాలో హీల్టెక్ సొల్యూషన్స్ కంపెనీలో రియాక్ట్ డెవలపర్, ఫ్లట్టర్ డెవలపర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ (కాలేజ్ ఇంటర్న్‌షిప్ ట్రైనింగ్), ఫిల్కార్ట్లో సీనియర్ అసిస్టెంట్ (పిక్కింగ్, ప్యాకింగ్), స్కానింగ్, రికన్సిలేషన్, సార్టింగ్, బొటానిక్ హెల్త్కేర్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో కెమిస్ట్ (ప్రొడక్షన్), యాక్సిస్ బ్యాంక్‌లో అసిస్టెంట్ మేనేజర్ (బిఆర్ఇ), ఇండో ఎంఐఎం కంపెనీలో టెక్నీషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిమని తెలిపారు. ఎస్ఎస్‌సి, ఇంటర్(పాస్/ఫెయిల్), ఐటిఐ, డిప్లొమో, బి. ఫార్మా, డిగ్రీ, బిటెక్, ఎంసిఎలో ఉత్తీర్ణులైన 36 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులని తెలిపారు. వీరికి నెలకు రూ.12 వేల నుండి రూ.30 వేల వరకు జీతం, ఇన్సెంటివ్‌లు, భోజనం, వసతి, రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాల ఆధారంగా ఇస్తారని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు 7799376111, 9849465427, www.vikasajobs.com లో సంప్రదించాలని కోరారు.

5 నుండి స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : ఫిబ్రవరి 5 నుండి మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) ఆధ్వర్యాన స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులు ప్రారంభమవుతాయని బాధ్యులు టి.క్రాంతికిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. కనీసం 10వ తరగతి, ఆపైన చదివి ఆశక్తి ఉన్నవారు విజయవాడ రాఘవయ్య పార్కు సమీపంలోని ఎంబివికె కార్యాలయంలో తమ పేర్లను ఫిబ్రవరి 4వ తేదీలోపు నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 7382193413 ఫోన్ నెంబరులో సంప్రదించాలని సూచించారు.

అన్న క్యాంటీన్ల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : అన్న క్యాంటీన్లో ఆహార నాణ్యతను విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం పరిశీలించారు. ఆహార నాణ్యత ఎలా ఉందని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. భావాజీపేట, గులాబీ తోటలోని అన్న క్యాంటీన్లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పి.సత్యకుమారి, ఇఇ శ్రీనివాస్ రెడ్డి, హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్ పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్‌ను అందుబాలోకి తేవాలి

ప్రజాశక్తి - విజయవాడ : జివిఆర్ నగర్ వాటర్ ట్యాంక్ నీటిని త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. దేవినగర్, మధురానగర్, జివిఆర్ నగర్ ప్రాంతాల్లో గురువారం ఆయన పర్యటించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అమత్ 2.0 పథకం కింద జివిఆర్ నగర్లో నిర్మించిన 1500 కిలో లీటర్ల సామర్థ్యం గల రిజర్వాయర్‌కు డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు త్వరగా మంచినీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జీవిజిఎస్‌వి ప్రసాద్, సూపరింటెండెంట్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఫౌంటెన్లను ఆధునీకరించండి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బెంజిసర్కిల్ నుండి రామవరప్పాడు హైవేలో కాలుష్య నివారణకు ఏర్పాటుచేసిన 13 ఫౌంటెన్ల ఆధునీకరణకు చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. బెంజిసర్కిల్ నుండి రామరప్పాడు వరకు ఆయన గురువారం పర్యటించారు. ఈపర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, ఎస్ఈ (ప్రాజెక్ట్స్) పి.సత్యకుమారి, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు పాల్గొన్నారు.

గాంధీకి విఎంసి కమిషనర్ నివాళి

ప్రజాశక్తి - విజయవాడ : జాతిపిత మహాత్మా గాంధీకి విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం తన ఛాంబర్లో ఘన నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సజన, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, అకౌంట్స్ ఎగ్జామినర్ చక్రవర్తి, ఎకౌంట్స్ ఆఫీసర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

అహింసావాది మహాత్మాగాంధీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మహాత్మా గాంధీ స్మృతి దినం సందర్భంగా నాస్తికకేంద్రంలోని బాపూదర్శన్లో జరిగిన సమావేశంలో రాష్ట్ర హరిజన సేవక్ సంఘ్ అధ్యక్షులు చెన్నుపాటి వజీర్, గాంధీస్మారక నిధి కార్యదర్శి రశ్మి, సర్వోదయ ట్రస్టు విజయవాడ అధ్యక్షులు డాక్టర్ జి. మోహనప్రసాద్, డాక్టర్ సమరం, డాక్టర్ పి. దీక్ష తదితరులు నివాళ్లుర్పించారు. సమావేశ ప్రారంభంలో గాంధీ స్మృతిలో భాగంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింసే మార్గంగా జీవించిన గాంధీజీ గురించి మరింత విశ్లేషణాత్మక పరిశోధనలు జరగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో 'గాంధీ కింగ్ ఫౌండేషన్' ప్రతినిధి, సర్వోదయ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న డాక్టర్ క్రాంతి, రజతగోరా పాల్గొన్నారు.

ఐటిఐలో ఉత్తీర్ణులైన వారికి బ్రిడ్జి కోర్సు తరగతులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఐటిఐలో రెండేళ్ల కోర్సు పరీక్ష పాలైన అభ్యర్థులు పాలిటెక్నిక్ డిప్లొమా రెండో సంవత్సరంలో చేరేందుకు ఆశక్తి గల అభ్యర్థులకు ప్రవేశ పరీక్ష ఉంటుందని విజయవాడ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కనకారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో విజయవాడలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలో ఈనెల 22వ తేదీ నుండి ఫిబ్రవరి 21వ తేదీ వరకు బ్రిడ్జి కోర్స్‌కు సంబంధించిన తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, వాటి జిరాక్స్ కాపీలను తీసుకొని హాజరుకావాలని కోరారు. ఇతర వివరాలకు విజయవాడలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రధానాధికారిని ఫోన్ నెం. 0866-2475575, సెల్ నెం.7989946616 లలో సంప్రదించాలని కోరారు.

CHANGE OF NAME

I, CHODAVARAPU VNS KUMAR, S/o. RAMA RAO (old name) Flat No.501, Venugopala Nilayam, 6th line, NGO Colony, Guntur, Guntur District. My Name has been changed to CHOWDAVARAPU VISWANADHA SATYA KUMAR S/o. RAMA RAO (New name).Hereafter my name is known as CHOWDAVARAPU VISWANADHA SATYA KUMAR S/o. RAMA RAO.

మార్క్స్ మెమో పోయినది

ఎన్టీఆర్ జిల్లా మైలవరం దేవుని చెరువుకు చెందిన సాని గోపీచంద్, s/o ఆంజనేయులు. నేను పది రోజుల క్రితం డిగ్రీ సెకండ్ ఇయర్ మార్క్స్ మెమో జిరాక్స్ నిమిత్తం ఇంటి దగ్గర నుంచి ద్విచక్ర వాహనంపై మైలవరం సెంటర్ కు వస్తుండగా మార్గమధ్యంలో ఎక్కడో జారిపోయింది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ చిరునామాకు తెలుపగలరు.

ఇట్లు
సాని గోపీచంద్,
ఇంటి నెంబర్ 13-341,
తారక రామా నగర్, మైలవరం.
సెల్ నెంబర్.8790905770.

ఎన్నికల కోడ్‌ను అమలు చేయండి

ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణా - గుంటూరు ఎమ్మెల్సీ (గ్రాడ్యుయేట్స్) ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో జాతీయ నాయకులను మినహాయించి, రాజకీయ నాయకుల విగ్రహాలను కప్పివేయాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. ఫ్లెక్సీలు, బానర్లను తొలగించాలన్నారు.

మొదటిపేజీ తరువాయి

కేంద్ర బడ్జెట్లో రాజధానికి నిధులు కేటాయించాలి

జరిగే ప్రాంతానికి చేరుకుంటుంది. ఈ జాతాలో సిపిఎం శ్రేణులు ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా బయలుదేరారు. ముందుగా తాడేపల్లి ప్రాంత సిపిఎం నాయకులు, అమరజీవులు మేకా అమరారెడ్డి, బండారు ముత్యాలు, వెన్నపూస మాలకొండ రెడ్డి విగ్రహాలకు బాబురావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ పతాకాన్ని సిపిఎం తాడేపల్లి పట్టణ నాయకురాలు దొంతి రెడ్డి శ్రీనివాస కుమారి, సిఐటియు జెండాను సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో బాబూరావు మాట్లాడుతూ విభజన హామీ చట్ట ప్రకారం రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన నిధులు ఇవ్వకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని దగా చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో అందరికీ ఉపాధి కల్పించి, ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. రాజధానిని మూడు ముక్కలు చేస్తామని గత ప్రభుత్వం ప్రకటన చేసిన నేపథ్యంలో ఆ ప్రాంత రైతులు, ప్రజలతో కలిసి సిపిఎం ఒకే రాజధాని కోసం పోరాటం చేసిందన్నారు. రాజధాని అభివృద్ధి కోసం, మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజధాని నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి పేరుతో జాతాను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ మంగళగిరి నియోజక వర్గంలోనూ, తాడేపల్లి ప్రాంతంలో 2019లో లోకేష్ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రవి, ఈమని అప్పారావు, సీనియర్ నాయకులు వేముల దుర్గారావు, తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, సిపిఎం సీనియర్ నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు రక్షణకు ఉధృత పోరాటాలు

మచిలీపట్నం - విజయవాడ జాతీయ రహదారి మీదుగా విజయవాడ ఆటోనగర్ వద్ద ఎన్‌టిఆర్ జిల్లాలోకి ప్రవేశించింది. అక్కడ సిపిఎం శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. అక్కడి నుంచి జాతా ర్యాలీగా లెనిన్ సెంటర్‌కు చేరుకుంది. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని, దానిని సెయిల్‌లో విలీనం చేసి సొంత గనులు కేటాయించాలని, నిర్వాసితులకు శాశ్వత ఉపాధి కల్పించాలని పార్టీ శ్రేణులు నినాదాలు చేశాయి. ఈ సందర్భంగా మచిలీపట్నం, విజయవాడల్లో జరిగిన బహిరంగ సభల్లో సిపిఎం రాష్ట్ర నాయకులు, స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కమిటీ నాయకులు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణే ధ్యేయంగా పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో నెల్లూరులో జరిగే పార్టీ రాష్ట్ర మహాసభలో దీనిపై కార్యాచరణ రూపొందిస్తామన్నారు. 32 మంది బలిదానంతో, కమ్యూనిస్టు ఎంఎల్ఎల రాజీనామాతో, ఇలా అనేక రూపాల్లో పోరాటాలు చేసిన ఫలితంగా విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్మాణం జరిగిందని గుర్తుచేశారు. 'విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు' నినాదంతో ఉమ్మడి రాష్ట్రంలో ఉధృతంగా సాగిన పోరాటాల ఫలితంగా దక్కిన ఈ ఫ్యాక్టరీని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరించేందుకు అనేక జిత్తులమారి ఎత్తులు వేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి ఇటీవల రూ.11 వేల కోట్ల ప్యాకేజీ మంజూరు చేసినట్లు డప్పుకొట్టుకుంటున్న మోడీ ప్రభుత్వం....ఫ్యాక్టరీని తెగనమ్మడానికా లేక రక్షించడానికా అని ఎద్దేవా చేశారు. ఫ్యాక్టరీకి సొంత గనులు కేటాయించకుండా ఎలా కాపాడతారని ప్రశ్నించారు. ఫ్యాక్టరీని కాపాడుకునేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు వత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు గత నాలుగేళ్లుగా ఉద్యోగులు, ప్రజలు వీరోచితంగా పోరాడుతున్నారని, ఈ పోరాటానికి సిఐటియు, సిపిఎం సంపూర్ణ మద్దతునిచ్చి అన్ని రకాలుగా అండదండలు ఇస్తున్నాయని గుర్తుచేశారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు తాము చేపట్టిన జాతాకు గ్రామ గ్రామాన ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. ఈకార్యక్రమాల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, స్టీల్ ప్లాంట్ పరిరక్షణా కమిటీ కన్వీనర్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, పరిరక్షణా కమిటీ నాయకులు యు.రామస్వామి, మహేష్ మాట్లాడారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సుబ్బరావమ్మ, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు, సిపిఎం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లా కార్యదర్శులు డి.వి.కృష్ణ, వై.నరసింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదల వెంకటేశ్వరరావు, శీలం నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. విజయవాడ, మచిలీపట్నంలలో జరిగిన జాతాల్లో సిపిఎం విజయవాడ పశ్చిమ, సెంట్రల్, తూర్పు సిటీ కమిటీల కార్యదర్శులు బోయి సత్యబాబు, భూపతి రమణారావు, పి.కృష్ణ, మచిలీపట్నం నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం, సిపిఎం, వివిధ ప్రజా సంఘాల నాయకులు జి.గౌరురాజు, టి.చంద్రపాల్, సిహెచ్ జయరావు, ఎండి యూనస్, కే సుజాత, ఎం పోలినాయుడు, సిహెచ్ రాజేష్, కె.శర్మ, ఎ.ఏడుకొండలు, కె.రాజారావు, గుప్తా, పి నాగయ్య, బూర భవాని ఎం.పద్మావతి పాల్గొన్నారు. జాతా వెంట ఇంకా స్టీల్ ప్లాంట్ పరిరక్షణా కమిటీ నాయకులు జి.శ్రీనివాసరావు, బి.గుర్రప్ప, సోమేష్, రాము తదితరులు ఉన్నారు. అనంతరం జాతా విజయవాడ లెనిన్ సెంటర్ నుంచి అలంకార్ సెంటర్, కనక దుర్గవారధి మీదుగా జాతా గుంటూరు జిల్లాలోకి ప్రవేశించింది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
బెంజ్ సర్కిల్ శాఖ, సితారా టవర్స్, యన్.సి.బి.యన్ కాలని, బెంజ్ సర్కిల్, విజయవాడ-10, ఫోన్ : 93267 16091 మెయిల్ : ubin0816094@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ ప్రకటన (30 రోజుల నోటీస్)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)
ఋణగ్రహీతలు మరియు స్థిరాస్తి వివరములు

ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు/హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) మెస్సర్స్ పద్మావతి జనరల్ ట్రేడర్స్ (ప్రొ.జక్కిరెడ్డి నాగిరెడ్డి తండ్రి. జె. అంజిరెడ్డి 2) శ్రీ జక్కిరెడ్డి నాగిరెడ్డి తండ్రి. జె. అంజిరెడ్డి, డోర్ నెం. 41/25/1, బైరెడ్డి వారి స్ట్రీట్, కృష్ణలంక, విజయవాడ-13.

స్థిరాస్తి వివరములు: కృష్ణా జిల్లా, గన్నవరం మండలం గన్నవరం సబ్‌రిజిస్ట్రరి, మడలవారిగూడెం పంచాయితీ, సూరంపల్లి గ్రామం & సూరంపల్లి శివారులో ఆర్.యస్.నెం.388/10, 388/11 2.18 సెంట్ల ఇళ్ళస్థలంలో విస్తీర్ణంలో 166.66 చ॥గ॥ల లేదా 139.37 చ॥అ॥ల స్థలం (ప్లాట్ నెం.18) శ్రీ జక్కిరెడ్డి నాగిరెడ్డి తండ్రి. జె. అంజిరెడ్డికి చెందిన ఆస్తి ఈ దిగువ హద్దులలో తూర్పు: ప్లాట్ నెం.21- 30అ॥ దక్షిణం: ప్లాట్ నెం.19- 50అ॥ పశ్చిమం:30అడుగుల వెడల్పు రోడ్, ఉత్తరం: ప్లాట్ నెం.17-50అ॥. సేల్ డీడ్ నెం.1836/2013 తేది: 21-03-2013.

విషయం: సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లో కింద శ్రీ జక్కిరెడ్డి నాగిరెడ్డి, బ్యాంక్‌కి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించనందున తన ఆస్తి అమ్మకమునకు పెట్టియున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్ సర్కిల్ శాఖ, సితారా టవర్స్, యన్.సి.బి.యన్ కాలని, విజయవాడ-10 సెక్యూర్డ్ క్రెడిటార్, ఫైనాన్షియల్ అసెట్ సెక్యూటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ సెక్షన్ 13(2) కింద **27-11-2023** నాటి డిమాండ్ నోటీసు మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 అమలు చేయడం జరిగింది. అందులో నిర్దేశించిన గడువులోగా బకాయిలను చెల్లించమని మీకు కోరడం జరిగినది.

ది.12-08-2024న సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్ 2002లోని 6/8 నిబంధనతో చదివిన చట్టంలోని సెక్షన్ 13(4) కింద మీరు నిర్దేశించిన వ్యవధిలో విక్రయ నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి సురక్షిత ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

సురక్షితమైన ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు. అందుకని, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరాలు, ఇ-వేలం నిర్వహించబడేవి, మీకు విడిగా తెలియజేయబడతాయి.

కాబట్టి, మీరు బ్యాంక్‌కి చెల్లించాల్సిన మొత్తంతో పాటు తదుపరి వడ్డీలు, ఖర్చులు, ఛార్జీలు మరియు సేల్ నోటీసును ప్రచురించే తేదీకి ముందు బ్యాంక్ చెల్లించిన ఖర్చులను చెల్లిస్తే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్.13(8)లో మీరు మీ ఆస్తిని రీడీమ్ చేసుకోవచ్చు.

తేది : **30-01-2025**
ప్రదేశం : **విజయవాడ**

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి : కలెక్టర్

వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. కష్ణ- గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం (ఎమ్మెల్సీ) ఎన్నికల నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం కలెక్టరేట్లో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంఎల్సి ఓటర్లు జిల్లాలో జనవరి 29 నాటికి మొత్తం 63,143 మంది ఓటర్లు నమోదయి ఉన్నారని, వీరిలో 35,343 మంది పురుషులు, 27,796 మంది స్త్రీలు, నలుగురు థర్డ్ జెండర్ గా నమోదుఅయి ఉన్నారన్నారు. ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలోని గుడివాడ, మచిలీ పట్నం ఉయ్యూరు రెవెన్యూ డివిజన్లో ముసాయిదా జాబితా ప్రకారం 76 పోలింగ్ స్టేషన్లు సిద్ధంగా ఉంచామని, వీటికి సంబంధించి నివేదికను ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు పంపించామన్నారు. ఎన్నికలకు సంబంధించి ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ఈనెల 29వ తేదీ నుండి అమలులో ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే మార్చి ఎనిమిదో తేదీ వరకు అమలులో ఉంటుందన్నారు. జిల్లాలో స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు తమ పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో ఎలక్షన్ సెక్షన్ డిటి ఎం.వి. శ్యామనాథ్, కోఆర్డినేషన్ సెక్షన్ డిటి వై. లక్ష్మీనారాయణ, పీవీ గజేంద్రరావు (బిజెపి) కొడాలి శర్మ (సిపిఐ(ఎం)) షేక్ సిలార్ దాదా (వైఎస్ఆర్ సిపి), అబ్దుల్ మతీర్(ఐ ఎన్ సి) ఎస్. బాలాజీ (బీఎస్పిపి) ఉన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : ఫిబ్రవరి 27న జరుగనున్న గుంటూరు, కష్ణా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నిక లకు పార్టీల నాయకులు సహకరించాలని తహసీల్దార్ సురేశ్ కుమార్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు పురస్కరించుకుని మండల పరిధిలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో శేషగిరిరావు, ఉయ్యూరు నగరపంచాయతీ కమిషనర్ వెంకటేశ్వరరావు, పట్టణ ఎస్సై విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-చల్లపల్లి** : కష్ణా- గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా చల్లపల్లి మండలంలోని రాజకీయ పార్టీల నేతలతో చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్షి గురువారం తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా చల్లపల్లి మండలంలో రెండు పోలింగ్ బూత్ లను చల్లపల్లిలోని ఎస్సార్ వై ఎస్పీ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నేతలు మోర్ల రాంబాబు, హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, మీర్ రిజ్వాన్, యద్ధనపూడి మధు, పిండి రేవతి, ఆర్ఐ ఘంటసాల కష్ణమోహన్ పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు నుంచి మచిలీపట్నం వైపుకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. గురువారం కోడూరు ఎస్ఐ చాణిక్యకు రాబడిన సమాచారం ప్రకారం ఉల్లిపాలెం-భవానిపురం వారధి వద్ద ప్రత్యేక నిఘా ఉంచి ఆటోలో తరలిస్తున్న 900 కేజీల రేషన్ బియ్యాన్ని, అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ అక్రమ రవాణాకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులను, వీరికి రేషన్ బియ్యాన్ని సరఫరా చేసిన మరొక ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

రైతు సంఘం నాయకులు రోసిరెడ్డి మృతి

బొమ్మారెడ్డి రోసిరెడ్డి(ఫైల్)

ప్రజాశక్తి-గన్నవరం : సిపిఎం డివిజన్ కమిటీ మాజీ సభ్యులు, రైతు సంఘం నాయకులు, వీరపనేని గూడెం మాజీ సర్పంచ్ బొమ్మా రెడ్డి రోసిరెడ్డి (72) గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గ్రామంలో జరిగిన అనేక భూ పోరాటాల్లో పేదల పక్షాన నిలబడి పనిచేశారు. బీసీ పేటల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలోనూ ఆయన కృషి ఎంతో ఉంది. వ్యవసాయ కార్మికులకు భూమి ఇప్పించడంలో జరిగిన పోరాటంలో కీలకపాత్ర పోషించారు. పోలవరం కాలవలో భూములు కోల్పోయిన రైతుల పక్షాన మూడు నెలల పాటు జరిగిన పోరాటానికి సారథ్యం వహించారు. రైతులకు పూర్తిస్థాయిలో నష్ట పరిహారం వచ్చేలా చేశారు. సర్పంచిగా గ్రామాభివద్ధికి కృషి చేయడం ద్వారా జిల్లా స్థాయిలో గుర్తింపు పొందారు. పార్టీ ఎడల అచంచలమైన విశ్వాసంతో ముందుకు సాగారు. ప్రస్తుతం పార్టీ గ్రామ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆయన భౌతిక కాయానికి శుక్రవారం ఉదయం 11 గంటలకు అంతిమయాత్ర జరుగుతుందని బంధువులు తెలిపారు. సిపిఎం గన్నవరం మండల కమిటీ, రైతు సంఘం మండల కమిటీ ఆయన మతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించాయి. జిల్లా పార్టీ నుంచి కూడా సంతాపం తెలిపారు.

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలో వ్యాసరచన పాటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్ రామ్ ప్రారంభించారు. ఈ పోటీలలో నియోజకవర్గంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల కళాశాల నుండి 150 మంది విద్యార్థులు తరలివచ్చి పాల్గొన్నారు. వారిలో విజేతలకు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూ రీ వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు మర్రే గంగయ్య, సిద్దినేని అశోక్నాయుడు, లుక్క శ్రీనివాసరావు, ఘంటసాల రాజమోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

టిజిఆర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

నిత్యావసరాలు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఘంటసాల : టీజీఆర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంస నీయం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం ఘంటసాల మండలం శ్రీకాకుళంలో టీజీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 200ల నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.3వేలు విలువైన బియ్యం, నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా విచ్చేసి పేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుమ్మల గంగాధర రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ తుమ్మల సత్యంబాబు సమాజానికి చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో దాదాపు వెయ్యి పేద కుటుంబాలకు ఈ సహాయం అందచేస్తుండటం వారి దాతత్వానికి నిదర్శనం అన్నారు. బెతేల్ మినిస్ట్రీస్ ఆఫ్ ఇండియా వ్యవస్థపాక అధ్యక్షులు రెవరెండ్ చలపాటి ఎలీషాబాబు పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొండవీటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి-ఉయ్యూరు : పాఠశాలలో పిల్లలకు పెట్టే మధ్యాహ్న భోజనరం రుచికరం, శుభ్రతగా ఉండాలని తహ సీల్దార్ ఎం సురేశ్ కుమార్ అన్నారు. స్థానిక రెండవ వార్డులో ఎంపీపీ ప్రాథమిక పాఠశాల, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజనం ఆకస్మిక తని ఖీ చేసారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి రుచిచూశారు. వంట శాల, ఆహారం పరిశుభ్రంగా ఉండాలని విద్యార్థులకు భోజనం ఇంటి తరహాలో ఉండాలని సూచించారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-ఘంటసాల : కృష్ణా-గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఘంటసాలలోని మహాత్మాగాంధీ జడ్పీ హైస్కూల్లోని పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ బి.విజయప్రసాద్, ఎంపిడివో సుబ్బారావు, ఎస్ఐ ప్రతాప్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయ ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో పోలింగ్ కేంద్రంలోని సౌకర్యాలు పరిశీలించినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 1219 ఓట్లు ఉన్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు తొలగించటం తోపాటు నేతల విగ్రహాలకు ముసుగులు వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ఉయ్యూరు వాకర్స్ అసోసియేషన్, ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ విజయవాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని దేవరపల్లి గ్రామంలో భీమవరపు వారి అంకమ్మ గుడి వద్ద శుక్రవరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె,మెదడు, నరములకు సంబందించిన జనరల్ వైద్యులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలియచేసారు. ఈ వైద్య శిబిరంకు రాదలచినవారు తమ పాత రిపోర్టులను తీసుకురావాలని తెలిపారు.

ఫ్లెక్సీల తొలగింపు

ప్రజాశక్తి-మోపిదేవి : రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కోడ్ అమల్లోకి రావడంతో ప్రధాన కూడళ్లలో ఉన్న ఫ్లెక్సీలు తొలగిస్తున్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రతి కార్యానికి ఫ్లెక్సీలు ప్రింటింగ్ వేయించి రోడ్లపై ఎక్కడపడితే అక్కడ కూడలి మలుపులో ప్రధాన సెంటర్లలో కట్టేయడంతో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ఉన్నాయి. ఎన్నికల కోడ్ పుణ్యమా అని గురువారం మోపిదేవిలో గ్రామపంచాయతీ సిబ్బంది ట్రాక్టర్ను వెంటబెట్టుకుని ఫ్లెక్సీలు తొలగించారు.

అబద్ధపు వాగ్దానాలతో చంద్రబాబు మోసం : సింహాద్రి

మాట్లాడుతున్న సింహాద్రి రమేష్ బాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేక ఏడు నెలలకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులెత్తేసారని మాజీ ఎమ్మెల్యే, అవనిగడ్డ నియోజకవర్గం వైసీపీ కోఆర్డినేటర్ సింహాద్రి రమేష్ బాబు విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు చేశారని, సూపర్ సెక్స్ పథకాలు అమలు చేయలేక గత ప్రభుత్వం 14 లక్షల కోట్లు అప్పులు చేయడం వలన పథకాలు అమలు చేయలేకపోతున్నా మంటూ మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. అధికారంలోకి వచ్చే ముందు ప్రజల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేందుకు సంపాద సష్టిస్తానంటూ గొప్పలు చెప్పారని, ఇప్పుడు అమలు చేయలేక అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలే కాక ఇవ్వని ఎన్నో హామీలను అమలు చేసిందని విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని ప్రజలను నమ్మించి నట్టేట ముంచిన చంద్రబాబు పాలనకు సరైన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. నియోజకవర్గంలో నీతులు వల్లిస్తున్న ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ తన అనుచరుల ద్వారా ఇసుక బుసక యథేచ్ఛగా వ్యాపారం చేసుకుంటూ అధికారుల ముందు మాత్రం నీతి కబుర్లు చెబుతున్నారు. ఆయనకు అభివద్ధి మీద విశ్వాసం ఉంటే ఎదురుమొండి, ఏటి మొగ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా తాను అడ్డుకున్న డంపింగ్ యార్డ్ ను తక్షణమే వేరే ప్రాంతానికి తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వ రరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, పార్టీ నాయకులు మద్ది చిన్న, రాష్ట్ర యువజన విభాగ సమితి కార్యదర్శి గాజుల జై గోపాల్ పాల్గొన్నారు

దృష్టి లోపాలతో రోడ్డు ప్రమాదాలు

డ్రైవర్లు తరుచూ కంటి పరీక్షలు చేయించుకోవాలి : డిటిసి

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: వయస్సు పైబడే కొద్దీ కంటి చూపు మందగిస్తుందని, వాహనాలు నడిపేటప్పుడు ఎదుగుగా వస్తున్న వాటిని గమనించలేక రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, దష్టి లోపాలు కలిగిన డ్రైవరులు ప్రతి ఆరు నెలలకోకసారి కంటి పరీక్షలను చేయించుకోవాలని డిటిసి ఎ.మోహన్ అన్నారు. స్థానిక బందరు రోడ్డులోని డీటీసీ కార్యాలయంలో గురువారం నాడు రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాన్ని డిటిసి ఎ మోహన్ ప్రారంభించారు. కంటి పరీక్షలు బీపీ షుగర్ సాధారణ పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డిటిసి ఎ మోహన్ మాట్లాడుతూ డ్రైవర్లు ఆరోగ్యంగా ఉంటేనే ప్రయాణికులు సురక్షితంగా ఇంటికి చేరుతారని, ఆరోగ్యం పట్ల ఎప్పుడు నిర్లక్ష్యం వహించవద్దని డ్రైవర్లను ఆయన కోరారు. అనారోగ్యంతో ఉన్నప్పుడు వాహనాలు నడపొద్దని ఆయన అన్నారు. కంటి చూపు మందగించిన డ్రైవర్లు కొందరు నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్నారని, దష్టి. లోపాలలు ఉండటం వలన దూరంనుండి వచ్చే వాహనాల రాకపోకలను గమనించలేకపోతారని, అలాంటప్పుడు రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని డీటీసీ అన్నారు. దష్టి లోపం ఉన్న డ్రైవర్లు కంటి పరీక్షలను చేయించుకొంటు అవసరమైన మందులను వాడటం, కంటి అద్దాలను పెట్టుకోవడం చేయాలన్నారు. అధిక స్పీడ్ తో వెళ్ళడం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదాలకు దారితీస్తాయని అన్నారు. డిటిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి 300 మందికి పైబడి డ్రైవర్లు హాజరయ్యారని,డీటీసీ తెలిపారు. ఉచిత వైద్య శిబిరానికి డ్రైవర్ల నుండి మంచి స్పందన వచ్చిందన్నారు. వరుణ్ హెల్త్ సెంటర్ వైద్య నిపుణులైన డాక్టర్ల బందంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో ఆర్ ప్రవీణ్, కె వెంకటేశ్వరరావు, మోటార్ వాహన తనిఖీ అధికారులు పి వి రమణ, వై నాగేశ్వరరావు మహమ్మద్ అలీ, ఏవో అబ్దుల్ సత్తార్,సత్యనారాయణ, ఏపీ రవాణా శాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు యం రాజుబాబు, రోడ్ సేఫ్టీ ఎస్ఐ త్రిమూర్తులు, డాక్టర్ తేజ, వరుణ్ హెల్త్ సెంటర్ వైద్య బందం మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.

సురక్ష కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి-నందిగామ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సురక్ష కమిటీల ద్వారా ప్రజలందరకు పోలీస్ అందుబాటులో ఉండే విధంగా ఉపయోగకరంగా ఉంటుందని నందిగామ ఎసిపి తిలక్ అన్నారు.

బుధవారం నందిగామ మండల పరిధిలోని అంబారుపేట గ్రామంలో నందిగామ స్టేషన్ హౌస్ ఆఫీసర్ లచ్చు నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సురక్ష కమిటీ ఏర్పాటు కార్యక్రమానికి ఎసిపి తిలక్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికీ ఫ్రెండ్లీ పోలీసింగ్ అందించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన సురక్ష కమిటీ లు ప్రజలందరకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. సురక్ష కమిటీ ద్వారా ప్రజలకు రక్షణ పెరుగుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో నందిగామ ఎస్ఐ .అభిమన్యు, గంగాధర్ పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-నందిగామ: రైతు బజార్లో అన్నా క్యాంటీన్‌లో సచివాలయం ఉద్యోగి శేషం యోగేంద్ర కుమార్తె అన్నప్రాసన సందర్భంగా గురువారం ఉదయం, మధ్యాహ్నం, రాత్రి పేదలకు ఒక రోజు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ వార్డెన్ శేషం శౌరి తదితరులు పాల్గొన్నారు.

గోద్రేజ్ 'ఆర్గో రిడ్' విడుదల

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఆర్గో రిడ్ పేరిట ఫిష్ లైస్ నియంత్రకాన్ని విడుదల చేసినట్లు గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం సింగ్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఎడ్యుకేషన్ సహకారంతో అభివృద్ధి చేయబడిన ఈ ఉత్పత్తి, చేపలపై పరాన్నజీవి చేరటం (ఆర్గులస్ స్పాట్) కారణంగా ఏర్పడే గాయాలను నయం చేయడంలో సహాయపడుతుంది అని తెలిపారు. తద్వారా చేపల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అన్నారు .ఆక్వా రైతులు తమ చేపల ఆరోగ్యాన్ని బాగా చూసుకోవడానికి ఈ ఉత్పత్తి సహాయపడుతుందని తెలిపారు. నీలి విప్లవానికి దోహదపడాలనే తపనలో, పరిశ్రమ యొక్క అతిపెద్ద సవాళ్లలో ఒకదాన్ని ఎదుర్కోవడానికి నమ్మకమైన, ఉపయోగించడానికి సులభమైన, ప్రభావవంతమైన సాధనంగా ఆర్గో రిడ్ ఉపయోగపడుతుందన్నారు. చేపల పెంపకందారులను శక్తివంతం చేయడానికి ఈ ఉత్పత్తి తోడ్పడుతుందని పేర్కొన్నారు.

మినీ గోకులం షెడ్డు ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ: మండలంలోరని కంచలలో పశు సంపద

అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, పశువులు కలిగిన లబ్ధిదారులకు మినీ గోకులం షెడ్లు నిర్మిస్తున్నామని మండల టిడిపి అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ వెల్లడించారు.కంచల గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం నిధులతో నిర్మించిన మినీ గోకులం షెడ్లను వీరాస్వామిన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి శ్రీనివాసరావు, రామిరెడ్డి సుబ్బారావు, మందడపు వెంకటరావు, మాదల సురేష్, కంచల గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కొమ్ముకూరు కృష్ణ, లబ్ధిదారుడు నేతుల రాధా పాల్గొన్నారు.

మామిడి తోటలు పరిశీలన

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండల పరిధిలోని అన్నేరావుపేట, రెడ్డిగూడెం గ్రామాల్లో ఉద్యాన అధికారి బి.నరేంద్ర

కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి తోటల్లో నల్ల తామర పురుగు ఉధృతి ఎక్కువగా ఉందన్నారు. మామిడి తోటలో సాయంత్రం వేళ మంటలు వేయడం, పసుపు నీలి రంగు అట్టలు పెట్టడం ద్వారా ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ఉద్యాన అధికారి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్ధి లక్ష్మణరావును

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి కమల

ప్రజాశక్తి-వత్సవాయి: కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.కమల కోరారు. వత్సవాయిలో సిఐటియు కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెఎస్ లక్ష్మణరావును ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, కార్మిక, ప్రజా సంఘాలన్నీ బలపరుస్తున్నాయని అన్నారు. వివిధ సామాజిక వర్గాల సమస్యలను శాసనమండలిలో లేవనెత్తుతూ, ప్రజాతంత్ర ఉద్యమాలకు మద్దతు ఇస్తూ ఎమ్మెల్సీ లక్ష్మణరావు పని చేస్తున్నారని అన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు అందరూ తమ అమూల్యమైన మెదటి ప్రాధాన్యత ఓటును కె.ఎస్ లక్ష్మణరావుకి వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి బి.రాము, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు కె.ప్రసాద్, మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వైసిపి కౌన్సిలర్

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ మున్సిపాలిటీకి చెందిన 18వ వార్డు కౌన్సిలర్ బండారు గంగమ్మ టిడిపిలో చేరారు. గురువారం నందిగామ పట్టణం కాకానీ నగర్ కార్యాలయంలో ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సమక్షంలో టిడిపిలో చేరారు. ఆమెకు పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై హై కోర్టులో పిటిషన్

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ పురపాలక సంఘం చైర్మన్ పదవికి ఈ నెల మూడవ తేదీన జరగనున్న ఎన్నికను నిలుపుదల చేయాలని రాష్ట్ర హైకోర్టులో గురువారం పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్ ను విచారణకు స్వీకరించిన హైకోర్టు బెంచ్ సంబంధిత అధికారుల అందరికి నోటీసులు జారీ చేసింది. విచారణ రేపు, ఎల్లుండి జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ మేరకు ఆర్డీవోకు, పురపాలక సంఘం కమిషనర్ నకు నోటీసులు అందినట్లు సమాచారం.

సామ్‌సంగ్ పవర్డ్ లెర్నింగ్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, అభ్యాస ఫలితాల వేదిక అయిన ఎంబైబ్ తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. అని సంస్థ రీజినల్ ఇన్చార్జ్ ఎం. ఫణికుమార్ తెలిపారు. నగరంలోని శామ్సంగ్ షోరూం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. విద్యా యాప్ అయిన సామ్‌సంగ్ ఎడ్యుకేషన్ ఆబ్యాప్‌లో అనుసంధానించిందని అన్నారు. ఈ భాగస్వామ్యం విద్యార్థులకు వ్యక్తిగతీకరించిన అభ్యాస అనుభవాలను అందించే ప్రభావవంతమైన విద్యా సాధనాలుగా మారడానికి సహాయపడుతుందని తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా సామ్‌సంగ్ ఎడ్యుకేషన్ హబ్ యాప్‌లో భాగంగా సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ, కేంబ్రిడ్జ్, అన్ని రాష్ట్ర బోర్డులు, ఐఐటీ జేఈఈ, నీట్ వంటి ప్రధాన ప్రవేశ పరీక్షలతో సహా అన్ని ప్రధాన పాఠ్యాంశాలకు మద్దతు ఇస్తూ విస్తతమైన విద్యా కవరేజీని ఎంబైబ్ అందిస్తుంది అని తెలిపారు. అత్యంత సంక్లిష్టమైన అంశాలను కూడా సులభంగా అర్థం చేసుకోవడానికి, నేర్చుకోవడానికి మరింత ఆకర్షణీయంగా ఉండేలా రూపొందించబడిన ప్రసిద్ధ లీనమయ్యే త్రీడీ వివరణాత్మక వీడియోల భారీ కలెక్షన్ నుండి విద్యార్థులు ప్రయోజనం పొందుతారని తెలిపారు.

మునేరు స్కీమ్ పరిశీలన

ప్రజాశక్తి-నందిగామ: రానున్న వేసవికాలం దృష్ట్యా తాగునీటి ఎద్దడిని పరిష్కరించడానికి మంచినీటి పంపింగ్ స్కీములను విజయవాడ పబ్లిక్ హెల్త్ ఇఇ శ్రీనివాస్ స్వామి నాయుడు, మున్సిపల్ అధికారులతో కలిసి స్కీములను పరిశీలించారు. కీసర,పాత మునేరు, అనాసాగరం,డి వి ఆర్ కాలనీ, ఆర్ అండ్ బి రిజర్వాయర్ మంచి నీటి పంపింగ్ స్కీమ్‌లు పరిశీలించారు. రాబోయే వేసవి కాలంలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని ఏవైనా మరమ్మతులు గుర్తైతే వెంటనే వాటిని సరిచేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పబ్లిక్ హెల్త్ ఇఇ శ్రీనివాస్ స్వామి నాయుడు, డిప్యూటీ ఇ.కృష్ణబాబు, కమిషనర్ రమణబాబు, ఎఇ ఫణి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెట్రోల్ బంకు తనిఖీ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం గ్రామంలోని ఆడహక్ శ్రీవీరాంజనేయ ఫిల్లింగ్ స్టేషన్‌ను సాధారణ తనిఖీల్లో భాగంగా తహసీల్దార్ సుశీలదేవి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బి.శివనాగరాజు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య, విఆర్ఓ జానీ సాహెబ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిటిసి మోహన్

రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: రహదారి భద్రతపై పౌరులు మరింత దష్టిపెట్టాలని, హెల్మెట్లు, సీటుబెల్టులు ధరించడం ద్వారా 60 శాతం మేర రోడ్డు ప్రమాద మరణాలు తగ్గించే వీలుందని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ (టెక్నికల్) ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ అధికారి ఆర్.కె.సింగ్ అన్నారు. గురువారం సాయంత్రం విజయవాడలో కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 36 వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల ముగింపు సందర్భంగా అధ్యక్షులు నాగుమోతు రాజా అధ్యక్షతన రహదారి భద్రతా సదస్సు జరిగింది. రాష్ట్ర రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ ఎ.మోహన్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను అధ్యయనం చేయడం ద్వారా ప్రమాదతీవ్రతను తగ్గించే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు చేసుకోవాలని, లీడ్ ఏజెన్సీల ద్వారా సురక్షిత ప్రయాణం పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) ఎం. కృష్ణమూర్తి నాయుడు మాట్లాడుతూ వాహనాలు మంచి ఇనుము, ఉక్కుతో తయారవుతాయని కానీ మానవ శరీరం చాలా బలహీనమయిందని, రోడ్డుపైకి వచ్చిన ప్రతి ఒక్కరూ తగిన అప్రమత్తత పాటించకపోతే కోలుకోలేని నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు. ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ మెకానికల్ (ఇండస్ట్రియల్) ఇంజనీర్ ఆర్.ఆర్. కె. కిషోర్ మాట్లాడుతూ విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించడం జీవనసూత్రంగా అలవాటు చేసుకోవాలన్నారు. తొలుత రహదారి భద్రతపై బుర్రకథ ప్రదర్శించారు. ఏపీ లారీ ఓనర్స్ సంఘం అధ్యక్షులు పి.గోపాల్ నాయుడు, జిల్లా లారీ ఓనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి అల్లాడ సత్యనారాయణ, వీడు సంస్థ అధిపతి వాసు పాల్గొన్నారు.

కుష్టువ్యాధిపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని దేవరపల్లి సర్పంచి మరీదు వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం దేవరపల్లి గ్రామంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జి. సోనిక ఆధ్వర్యంలో సర్పంచ్ వెంకటేశ్వరరావు, ఏఎన్ఎంలుకలిసి కుష్టు వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని వీధులలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగించారు. కుష్టు వ్యాధి లక్షణాలు గురించి ప్రజలకు వివరించారు. వ్యాధి లక్షణాలు నివారణ, నివారణ చర్యలు,తీసుకోవలసిన జాగ్రత్తలపై ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 13వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు.ప్రజాశక్తి-ఉయ్యూరు : ఆకునూరులో గురువారం వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామపంచాయతీ కార్యాల యం ఆవరణలో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ గోలి వసంత కుమార్ మాట్లాడుతూ కుష్టువ్యాధి బాక్టీరియా వల్ల వస్తుందని, ఈవ్యాధి ల క్షణాలను సులభంగా గుర్తించ వచ్చని, చర్మంపై స్పర్శలేని మచ్చలు ఉన్నచో ఆరోగ్య కేంద్రంలో పరీక్షచేయించుకుని చికిత్స పొందవచ్చన్నారు. అనంతరం కుష్టువ్యాధి అవ గాహన ప్రతిజ్ఞ చేయించారు. ఏఎన్ఎం పార్వతి, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు మండలంలో కుష్టు నిర్మూలన ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

బాలోత్సవం వాయిదా

ప్రజాశక్తి-గన్నవరం : ఫిబ్రవరి ఒకటవ తేదీన గన్నవరం బాలికల ఉన్నత పాఠశాలలో జరగాల్సిన బాలోత్సవం పిల్లల పండుగ కార్యక్రమం వాయిదా పడినట్లు నిర్వాహకులు గన్నే వెంకట్రావు,బొడ్డు నాగేశ్వరరావు, కడ్రా వరప్రసాద్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ రావడంతో పిల్లల పండుగను నిలుపుదల చేసినట్లు చెప్పారు. మార్చిలో జరిగే ఎన్నికల తర్వాత కార్యక్రమానికి సంబంధించి తేదీని ప్రకటిస్తామని వివరించారు. దీనిని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులు, విద్యా ర్థులు గమనించాలని విన్నవించారు.

విరాళం అందిస్తున్న దృశ్యం

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి గురువారం విరాళం అందించారు. హైదరాబాద్ వాస్తవ్యులు నార్వాల్ మోహీందర్, మధుల కుటుంబ సభ్యులు వారి చిన్నారులు మహతి, సాన్వీ పేర్ల మీద 1,01,116 రూపాయలు డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావుకి అందజేశారు. దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సిమెంట్ బెంచీలు అందిస్తున్న దృశ్యం

సిమెంట్ బెంచీల వితరణ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ప్రభుత్వాసుపత్రికి "మానవతా" స్వచ్ఛంద సంస్థ పది సిమెంట్ బెంచీలను వితరణ చేసింది. సంస్థ రాష్ట్ర అధ్యక్షులు మారుబోయిన కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సంస్థ స్థానిక అధ్యక్ష, కార్య దర్శులు మడుపల్లి బాలకృష్ణ మూర్తి, కడ్రా వరప్రసాద రావులు వీటిని ప్రభుత్వాసుపత్రి డైరెక్టర్లు దేవినేని సులోచనా రాణి, బి. నాగప్రసాద్, రాష్ట్ర వాక్సిన్ కేంద్ర అధికారి దేవానంద్, ప్రధాన వైద్యాధికారి సారమ్మలకు శుక్రవారం అప్పగించారు. వీటి విలువ రూ.40 వేలు. కుర్చీలను మడుపల్లి బాలకృష్ణ మూర్తి, మోటమర్రి శేఖర్, ముక్కామల సుబ్బారావు, కడ్రా వర ప్రసాదరావు, పొట్లూరి రామకృష్ణారావు, వీసం ప్రసాద రావు, పలగాని శివాజీ, దోనవల్లి నాగేశ్వరరావులు వితరణ చేసారు. అనంతరం సంస్థ సభ్యులు ఆసుపత్రి లోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పువ్వుల ఆదినారాయణ, మద్ది రాధిక, సయ్యద్ లాల్, నూతక్కి రామమోహన్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : కలెక్టర్

తడి,పొడి చెత్త డబ్బాలు పరిశీలిస్తున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి -కలక్టరేట్ (కృష్ణా) : మన ఇంటి పరిశు భ్రత లాగే పరిసరాలను, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యతని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛత దివస్ లో బాగంగా గురువారం ఉదయం వేకువజామునే జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. పలుచోట్ల తడి పొడి చెత్త వేరు చేయకుండా ఒకే డాంట్లో వేయడాన్ని చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. డోర్ టు డోర్ వెళ్లి ఇళ్ల యజమానులకు తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కలెక్టర్ సూచించారు. మన పరిసరాలను నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దాలని కోరారు. హైని స్కూల్ వద్ద నగరపాలక సంస్థ పారిశుధ్య సిబ్బంది నిర్వహిస్తున్న శానిటేషన్ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనంపై శానిటేషన్ పనులను పరిశీలించారు.

అన్నా క్యాంటీన్లో ఆహార పదార్థాల తనిఖీ

నగరంలోని మూడు స్తంభాల సెంటర్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్‌లో ఉదయం అల్పాహార (టిఫిన్) ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. స్వయంగా కలెక్టర్ క్యాంటీన్లో టోకెన్ తీసుకొని సామాన్య ప్రజలతో కలిసి అల్పాహారం నాణ్యతను రుచి చూశారు. పదార్థాల నాణ్యతలో లోపం ఉండకూడదన్నారు. భోజనం, టిఫిన్ తయారు చేసే పదార్థాల నాణ్యతను పరిశీలించారు. పర్యటనలో జిల్లా కలెక్టర్ తో పాటు మున్సిపల్ కమిషనర్ బాపిరాజు ఉన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-మోపిదేవి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్స వాలకు వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు. గురువారం ఆయన పత్రికలతో మాట్లాడుతూ ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం నుంచి ఆరవ తేదీ గురువారం వరకు శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి రోజు రెండవ తేదీ ఆదివారం శ్రీ స్వామివారిని పెండ్లి కుమారుని చేయనున్నట్లు చెప్పారు. అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ శ్రీ స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పిస్తారన్నారు. రెండవ రోజు మూడవ తేదీ సోమవారం రాత్రి ఎదురుకోలు ఉత్సవము అనంతరం శ్రీ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాటు చేస్తామన్నారు. మూడవరోజు నాలుగవ తేదీ మంగళవారం సాయంత్రం రథోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నాలుగవ రోజు ఐదవ తేదీ బుధవారం వసంతోత్సవము, అవబధ స్నానోత్సవం, శ్రీ సుబ్రహ్మణ్యం మాల దీక్ష విరమణ, పూర్ణాహుతి, మధ్యాహ్నం నుంచి వేద విద్వత్ సభ, పండిత సత్కారం, రాత్రి శమీ వృక్ష పూజ, ఐదవ రోజు ఆరవ తేదీ గురువారం సుబ్రహ్మణ్య హవనం, ఈ సంవత్సరం ప్రత్యేకంగా సాయంత్రం శ్రీ స్వామి వారి పుష్కరిణి లో ప్రథమంగా ప్రతిష్టాత్మకంగా తెప్పోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ద్వాదశ ప్రదక్షిణలు, పుష్పశయ్యాలంకృత పర్యంక సేవ కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు.

3వ ఫార్మసీకి స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ఫిబ్రవరి 3వ తేదీన కృష్ణా యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఫార్మస్యూటికల్స్ అండ్ రీసెర్చ్‌లో సీట్లు భర్తీకి స్పాట్ అడ్మిషన్లు ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డా. ఎల్ సుశీల తెలిపారు. ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ లో ఈఏపిసెటి పరీక్ష కు హాజరు కానీ వారికి, పరీక్షకు హాజరై అర్హత సాధించని వారికి కూడా అవకాశం ఉంటుంది అని తెలియచేశారు. రూ.1800 చెల్లించి అడ్మిషన్ల ప్రక్రియలో పాల్గొనవచ్చన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తో హాజరు కావాలని కోరారు. స్పాట్ అడ్మిషన్ల లో చేరిన వారికి ఫీజ్ రీయింబర్స్ మెంట్ వర్తించదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

మాట్లాడుతున్న కొనకళ్ల నారాయణరావు

వైసిపి పాలనలో రాష్ట్రం దివాళా : కొనకళ్ల

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జగన్ రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో ముంచేసి ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించారని ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్, కృష్ణా జిల్లా టిడిపి అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు ఆరోపించారు. బుధవారం ఛైర్మన్ నారాయణరావు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ఐదేళ్లలో కాలంలో జగన్ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లు అప్పులు చేయగా, లక్షా 40 వేల కోట్ల రూపాయల మేర బకాయిలు పెట్టిందని, ఇప్పుడవి తమ ప్రభుత్వానికి గుదిబండగా మారితే, ప్రజలకు శాపంగా పరిణమించాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ ఛైర్మన్ బాబా ప్రసాద్, జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, టౌన్ పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి - నాగాయలంక : ఈ నెల 20న చేపల వేట చేస్తూ ప్రమాదవశాత్తూ సముద్రంలో పడి గల్లంతై మతి చెందిన నాగాయలంక మండల పరిధిలోని పాత ఉపకాలికి చెందిన కోల నాంచారయ్య మృత దేహాన్ని సముద్రంలో గాలించేందుకు సహకరించిన రెవిన్యూ, మత్స్యశాఖ,పోలీసు, మెరైన్ ఇతరా ప్రభుత్వ శాఖల అధికారులకు ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు, జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ కర్రి కృష్ణమూర్తి లు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా సమాచారం తెలిసిన వెంటనే స్పందించి జిల్లా కలెక్టరకు తెలపటంతో పాటు కోస్ట్ గార్డ్ వారికి సమాచారం యిచ్చి గాలింపు చర్యలు చేపట్టేలా కృషి చేసిన నాగాయలంక మండల తహశీల్దార్ ఎమ్ హరనాథ్ బాబును వారు గురువారం ప్రత్యేకంగా కలిసి కతజ్ఞతలు తెలిపారు.

అపరాల సాగు పరిశీలన

ప్రజాశక్తి-చల్లపల్లి : వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు,సలహాలతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని కెవికె సైంటిస్ట్ డా.సుధారాణి రైతులకు సూచించారు. మండల కేంద్రం మొవ్వ లోని అపరాల సాగు పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారుల బందం గురువారం పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. అధిక తేమ శాతంకు గురయి క్షీణిస్తున్న అపరాల మొక్కలను పరిశీలించారు. సంబంధిత రైతుల నుండి వివరాలు సేకరించి అవసరమైన దానికన్నా కూడా అధిక శాతం లో రసాయనిక మందులను పిచికారీ చేయడంతో అపరాల మొక్కలు క్షీణ దశలో కనిపిస్తున్నట్లు రైతులకు తెలిపారు. రైతులు ఆయా పంట ల సాగును బట్టి ఈ తరుచూ వాతావరణం లోవస్తున్న మార్పులకనుగుణంగా పైరులను సంరక్షించుకోవా లని, రైతులను ట్రైకోడర్మ విరిడి తో విత్తన శుద్ధి చేసుకోవాలని, బంగారు తీగ నివారణ కు విత్తిన 3 రోజులు లోపు పెండిమితలిన్ ఎకరంకు లీటర్ చొప్పున ఇసుక లో కలిపి చల్లుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మొవ్వ ఏడీఏ శ్యామల, ఏఓ శివప్రసాద్ , విఏఏ లు, రైతులు పాల్గొన్నారు.

పాడి రైతులకు అండగా కృష్ణా మిల్క్ యూనియన్

- చైర్మన్ చలసాని ఆంజనేయులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : పాడి రైతులు అండగా కృష్ణా మిల్క్ యూనియన్ అహర్నిశలు పనిచేస్తుందని చైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. మండలంలో కవుతరం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘ సభ్యులతో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా మిల్క్ యూనియన్ వజ్రోత్సవాలలో భాగంగా కవుతరం గ్రామంలో గల ఈ సొసైటిని 1965 సంవత్సరంలో 15 మంది పాల ఉత్పత్తిదారులతో స్థాపించబడి రోజుకు 58 లీటర్ల పాలతో ప్రారంభించబడి దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం 236 మంది పాల ఉత్పత్తిదారులతో 662 లీటర్లు పాలు సేకరిస్తూ చక్కటి అభివృద్ధి బాటలో నడుస్తుందని అన్నారు. అదేవిధంగా సొసైటీ ప్రారంభించినప్పుడు లీటర్లకు ధర సుమారుగా 40 పైసలతో ప్రారంభించబడి ప్రస్తుతము బోనసులతో కలిపిగేదె పాలకు 62 రూపాయలు, ఆవుపాలు బోనసులతో కలిపి ఆవుపాలకు 41 రూపాయలు కలిపి చెల్లిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యులు, సంఘ అధ్యక్షులు వల్లభనేని భాస్కర కుటుంబ వెంకట సుబ్బారావు, జిల్లా పాలకవర్గ సభ్యులు, పెడన జడ్పిటిసి అర్జ వెంకట నగేష్ , ట్రస్ట్ బోర్డుసభ్యులు కాగిత జయరాం పాల్గొన్నారు

రైతును సన్మానిస్తున్న చలసాని ఆంజనేయులు

బాపూజీ మార్గం అనుసరణీయం

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

గాంధీజీకి నివాళులర్పిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ: అహింస, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ చూపిన మార్గం అందరికీ ఆదర్శనీయమని, ఆయన చూపిన మార్గంలో పయనించి రాష్ట్రం తద్వారా దేశాభివృద్ధిలో భాగస్వాములవుదామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతి సమగ్రత, ఐక్యతకు బాపూజీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. అహింసాయుత మార్గంలో సత్యమే పరమావధిగా జీవించిన మహనీయుడు మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యానికి బాటలు వేశారని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాసరెడ్డి, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన గాంధీ మహాత్ముడు చూపిన మార్గం నేటితరానికి అనుసరణీయమని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కస్తూరిబాయిపేట గాంధీబొమ్మల సెంటర్ వద్ద ఆ మహనీయుని విగ్రహానికి స్థానిక కార్పొరేటర్ కుక్కల అనిత రమేష్‌తో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెల్లపు వెంకట్రావు, మరియరాణి, కాజ శంకర్, కొమ్ము చంటి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు: జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు ప్రకాశరావు, నాయకులు చిన్నంశెట్టి నాగేశ్వరరావు, వేములపల్లి అనురాధ, గంధం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: జగ్గయ్యపేట సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నిపాక సుందరావు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణంలోని జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.

గంపలగూడెం: స్థానిక గాంధీ సెంటర్‌లో మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు వేములపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘ సీనియర్ నాయకులు కే నరసింహారావు, కే. రవికుమార్ తదితరులు పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు.

వత్సవాయి: మండల కేంద్రమైన వత్సవాయిలోని గాంధీ బొమ్మ సెంటర్లో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం తొలి అధ్యక్షులు బొగ్గవరపు వెంకటరాజారావు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కంచికచర్ల: స్థానిక పెద్ద బజారులో గల గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు కంచికచర్ల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జిల్లా శ్రీనివాసరావు, ఊటుకూరి కుమార్, పెరుమాళ్ యశ్వంత్, మండల ఆర్యవైశ్య సంఘం వాసవి సేన నాయకులు జూలూరు విశ్వనాథం తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాడికొండ పవన్, గుండా దుర్గారావు, గుండా నాగేశ్వరావు, అత్తులూరి యాదగిరి నరసింహారావు, కొరివి కృష్ణ, ఊటుకూరు మనోజ్, జవాజి సత్యం, మిరియాల నరసింహారావు పాల్గొన్నారు.

భవిత్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-భవానీపురం: ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు బాసటగా నిలుస్తూ వారిని ప్రేమతో ఆదరిస్తున్న భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కొనియాడారు. ప్రిన్సిపల్ సునీత జన్మదిన సందర్భంగా విద్యాధరపురంలోని భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్‌ను గురువారం ఆయన సందర్శించారు. ప్రిన్సిపల్ సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వెంపలి గౌరీ శంకర్, సమ్మెట రాజానాయుడు, గడ్డిపాటి కిరణ్, చింతా సృజన్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'కృష్ణ రాయబారం'

విజయవాడ : 'శ్రీకృష్ణ రాయబారం' ప్రదర్శన గురువారం సాయంత్రం స్థానిక హనుమంతరాయ గ్రంథాలయంలో ప్రేక్షకారంజకంగా ప్రదర్శించారు. శ్రీ సాయి హృదయ కళ

నాట్యమండలి, రామకృష్ణా నాట్యమండలి సాంస్కృతిక సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సాయి హృదయ వ్యవస్థాపక అధ్యక్షుడు అగురు త్రినాథ నాయుడు, ప్రముఖ కళాకారులు గుమ్మడి జీవన్ కుమార్, మోడి ఆంజనేయులు, జీవీ రంగారెడ్డి, అక్కిశెట్టి నారాయణ, గొడ్డల రమణయ్య, మొట్రు అంటోని తదితరులు హాజరయ్యారు. తొలుత పడక సీను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణుడుగా జొన్నలగడ్డ జగన్‌మోహన్‌రావు, అర్జునుడుగా రజిత్, దుర్యోధనుడుగా డా.పివిఎన్ కృష్ణ నటించారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-మైలవరం: మైలవరం పట్టణానికి చెందినపేట్ల వెంకట రావమ్మ గురువారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ వెంకట రావమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.5 వేలను అందజేశారు.

హైవే బస్టాండ్‌ను వినియోగంలోకి తేవాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: నిరుపయోగంలో ఉన్న జగ్గయ్యపేట హైవే బస్టాండ్‌ని వెంటనే ప్రయాణికులకు వినియోగంలోకి తీసుకొని రావాలని కోరుతూ గురువారం ఆర్టీసీ ఆర్.ఎం యమ్.వై దానంను జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రయాణికులకు హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నం ఇతర సుదూర ప్రాంతాలకు తిరిగే వారికి సౌకర్యవంతంగా ఉండటం కోసం సర్వాంగ సుందరంగా హైవే బస్టాండ్‌ను తీర్చిదిద్దారన్నారు. బస్టాండ్ నిరుపయోగంగా ఉండటం చేత అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఉందన్నారు. హైవే బస్టాండ్‌లో బస్సులు ఆపి ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.

కుష్టు నివారణపై ర్యాలీ

ప్రజాశక్తి-తిరువూరు: కుష్టు వ్యాధి నయం చేయడానికి అవసరమైన చికిత్స అందుబాటులో ఉన్నందున రోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తిరువూరు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి రేష్మాబేగం అన్నారు. గురువారం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో జాతీయ కుష్టు నివారణ దినోత్సవ సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుష్టు వ్యాధి లక్షణాలు గుర్తింపుకు సర్వే జరుగుతోందని, ఎవరికైనా అనుమానాలుంటే ఆరోగ్య సిబ్బందికి తెలిపి నివృత్తి చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు కె.రవి, హెల్త్ విజిటర్ ఆశాబీ, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కూరగాయల వాహనాలకు అనుమతివ్వండి

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాజీవ్‌గాంధీ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌లో వ్యాపార కార్యకలాపాల నిమిత్తం రైల్వే స్థలంలో ప్రతిబంధకాలు తొలగించాలని వ్యాపారులు ఎమ్మెల్యే సుజనాచౌదరికి విజ్ఞప్తి చేశారు. మార్కెట్‌లో వాహనాల రాకపోకలకు వీలు లేకుండా రైల్వే అధికారులు ఏర్పాటు చేసిన గడ్డర్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని రాజీవ్ గాంధీ హోల్ సేల్ వెజిటబుల్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు గురువారం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. దీంతో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ మార్కెట్‌ను సందర్శించారు. సుమారు మూడు దశాబ్దాల నుండి రాజీవ్ గాంధీ మార్కెట్లో వ్యాపారాలను నిర్వహిస్తున్నామని సంవత్సరం క్రితం రైల్వే స్థలంలో ఉన్న మార్కెట్‌ను ఖాళీ చేయాలని రైల్వే అధికారులు ఆదేశించారన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా వ్యాపారస్తులందరం నగర శివారులోని నున్న ప్రాంతంలో ఆరు ఎకరాల స్థలం కొనుగోలు చేసి మార్కెట్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. నిర్మాణం పూర్తయ్యేంత వరకు రాజీవ్ గాంధీ పార్క్ వైపు నుంచి మార్కెట్లోకి వాహనాల రాకపోకలకు వీలు కల్పించాలని వారు కోరారు. పలుమార్లు వియంసి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆక్రమణలు తొలగింపు

ప్రజాశక్తి-గంపలగూడెం: లోకాయుక్త ఆదేశాల మేరకు ఆక్రమణలు తొలగిస్తున్నట్లు గంపలగూడెం పంచాయతీ అధికారులు తెలిపారు. టౌన్ పరిధిలో ఉన్న కాపుల బజార్ నందు ఎవరికి వారు డ్రైనేజీ పైకి వచ్చి పక్కా నిర్మాణాలు చేసినట్లు చెప్పారు. దీనితో ప్రయాణికులకు అసౌకర్యంగా ఉన్నట్లు ఆ వీధికి చెందిన బొమ్మ కాని రాంబాబు లోకాయుక్త కు ఫిర్యాదు చేయగా, లోకాయుక్త నుండి వచ్చిన ఆదేశానుసారం ఈ ఆక్రమణలు తొలగిస్తున్నట్లు వివరించారు.

వియంసిలో అవినీతిపై విచారించాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ డిమాండ్

మాట్లాడుతున్న కాశీనాథ్, వక్కల సత్యబాబు

ప్రజాశక్తి-విజయవాడ: దొంగలు...దొంగలు ఊళ్లు పంచుకున్న చందంగా విజయవాడ నగరపాలక సంస్థ ఖజానాను కొల్లగొట్టే విధంగా అధికార, ప్రధాన ప్రతిపక్షం, అధికారుల తీరు నడుస్తుందని, ఇటువంటి దానిపై నగర కమిషనర్ సమగ్రమైన విచారణ జరిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ డిమాండ్ చేశారు. గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబుతో కలిసి ఆయన మాట్లాడారు. గత నాలుగేళ్ల కాలంలో, ఇటీవల రెండు, మూడు స్టాండింగ్ కమిటీ సమావేశాల అజెండాలోకి తీసుకొచ్చిన పలు అంశాలు, ప్రతిపాదనలు, వాటి ఆమోదం తీరును పరిశీలిస్తే అవినీతి, అక్రమాలు విలయతాండం చేస్తూ... తీవ్ర విమర్శలకు దారి తీస్తున్నాయని అన్నారు. ఎప్పుడో ముగిసిన స్వచ్ఛ సర్వేక్షణ్ -2020 నాటికి సంబంధించి 150 మంది రోజువారీ శానిటేషన్ కార్మికుల మస్టర్ మాయాజాలం రూ.16.80 లక్షల బిల్లు వ్యవహారం ఆనాడు వియంసిలో పెద్ద దుమారం రేగి, చివరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో కేసు వరకు వెళ్లిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఆనాటి నుంచి ఆగిపోయిన ఆ పెద్ద మొత్తం బిల్లును దొడ్డిదారిన ఇప్పుడు స్టాండింగ్ కమిటీలోకి తీసుకొచ్చి ఆమోదించుకుందామనే అధికార వైసిపి వైఖరి, దానికి వత్తాసునిస్తున్న ప్రధాన ప్రతిపక్ష టిడిపి, వీరందరికీ సూత్రదారులుగా నిలిచిన సంబంధిత విభాగంలోని అధికారుల తీరు ప్రస్తుతం వియంసిలో తీవ్ర విమర్శలకు దారి తీస్తుందన్నారు. వియంసి ఖజానాను దోచుకునే ఇటువంటి బిల్లుల అంశాన్ని నగర కమిషనర్ తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వరదల సమయములో 150 మంది కార్మికులను పనిలో పెట్టినట్లు...వారికి వేతనం రూపంలో రూ.1.30 కోట్లు బిల్లు పెడితే...దీనిలో పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నట్లు వచ్చిన కథనాల ఆధారంగా నగర కమిషనర్ ఈ బిల్లును మంజూరు చేయకుండా నిలుపుదల చేసినట్లు తెలిసిందన్నారు. వాస్తవంగా 60 నుంచి 70 మంది లోపే కార్మికులను పనిలో పెట్టినట్లు...వారికయ్యే వేతనం కేవలం రూ.40 లక్షల లోపు మాత్రమేనని క్షేత్ర స్థాయి పరిశీలనలో వెల్లడయిందని అన్నారు. కానీ వియంసిలో గత సిఎంఒహెచ్‌గా పని చేసిన ఒక అధికారి తనకు 60 శాతం మేర లంచం ఇస్తే 150 మంది కార్మికులకు సంబంధించిన బిల్లు పూర్తి స్థాయిలో మంజూరు అయ్యే విధంగా సంతకాలు పెడతానని వారు డిమాండ్ చేసినట్లు తెలిసిందన్నారు. వారు బదిలీ అయిన తరువాత వివాదాస్పదమైన కార్మికుల బిల్లుకు సంబంధించి మూలన పడేస్తే...దానిని మరలా ఒక యూనియన్ నాయకుడి సలహా...సూచనల మేరకు ప్రజారోగ్య విభాగంలోని సెక్షన్ హెడ్ ఈ బిల్లున్న ఫైల్‌ను బయటకు తీస్తానని, పూర్తి స్థాయి బిల్లు అయ్యే విధంగా తాను కథంతా నడుపుతానని తనకు ఎంత ఇస్తారని సదరు కాంట్రాక్టర్లతో బేరం పెట్టినట్లు డిమాండ్ చేస్తూ ఒప్పందాలు చేసుకోబోయే సమయములో బహిర్గతమై మీడియా కోడై కూస్తే...సదరు కమిషనర్ ఆ బిల్లున్న ఫైల్‌ను నిలుపుదల చేసినట్లు తెలిసిందన్నారు. వియంసి రోడ్లలోని పార్కింగ్ రుసుం వసూలు చేసుకునే కాంట్రాక్ట్ రూ.15 లక్షలకు అత్యధికంగా కోడ్ చేసిన సత్యనారాయణ అనే కాంట్రాక్టర్‌కు ఇవ్వకుండా...కాలం ముగిసినా నేటికీ పాత కాంట్రాక్టర్‌నే కొనసాగిస్తూ...అధికారపక్షంలోని పలువురికి భారీ స్థాయిలో ముడుపులు చేతులు మారినట్లు జోరుగా కథనాలు వినిపిస్తున్నాయని అన్నారు. అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులను మంజూరు చేయించడం, వాటిని ఖర్చు చేయించే పరిస్థితుల్లో అటు అధికార వైసిపి, ప్రధాన ప్రతిపక్షం టిడిపి లేదని, వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపించాలని కాశీనాథ్ డిమాండ్ చేశారు.

మహాత్మాగాంధీకి ఘన నివాళి



గుడివాడలో...



గుడ్లవల్లేరులో..

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మహాత్మా గాంధీ కలలుగన్న ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. పూజ్య బాపూజీ 77వ వర్ధంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** గాంధీ క్షేత్రంలోని గాంధీ విగ్రహానికి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పూలదండలు వేసి నివాళులర్పించారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, కోడూరు జనసేన పార్టీ అధ్యక్షులు మర్రి గంగయ్య, అశ్వరావు పాలెం సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్, ఉప సర్పంచ్ ఎక్క టి నాగరాజు పాల్గొన్నారు. అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో గాంధీ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పూలదండలు వేసి నివాళులర్పించారు.పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక గాంధీ మండపంలోని గాంధీ విగ్రహానికి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, సాయన రాజేష్, దేవస్థానం ఈవో యార్లగడ్డ వాసు పాల్గొన్నారు.అలాగే గుడివాడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమీషనర్ పి.శ్రీనివాసరావులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** స్థానిక మండల పరిషత్ అభివద్ధి అధికారిని జంగం స్వర్ణ భారతి, ఎంపీపీ రావి దుర్గవాణి, జడ్పిటిసి మల్లికార్జునరావు, మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గాంధీజీ వర్ధంతి నిర్వహించి ఆయన చిత్రపటానికి ఎంపీడీవో శేషగిరిరావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఏజీఅండ్ ఎస్ జి ఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సత్తార్, పూర్ణ, ఇతర కార్యవర్గ సభ్యులు పూలమా లవేసి నివాళులర్పించారు. ఉయ్యూరు వాకర్స్ అధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షుడు కోడె సాంబశివరావు, ఇతర కార్యవర్గ సభ్యులు తిరుమలరావు, పోగిరి రాము, రాంబాబు తదితరులు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.**ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి గాంధీ స్మతి వనంలో జరిగిన కార్యక్రమంలో అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ పాల్గొని మాట్లాడారు. సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోచల్లపల్లి డీసీ అధ్యక్షులు నిడమానూరి దిలీప్ కుమార్, ఎంపీపీ కోట విజయ రాధిక, వైస్ ఎంపీపీలు మోర్ల రాంబాబు, పిట్టి వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీలు మాలెంపాటి శ్రీనివాసరావు, రాజులపాటి అంకమ్మ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** స్థానిక లయన్స్ క్లబ్, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం గుడ్లవల్లేరు లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ఘన నివాళులర్పించారు. లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్, చిట్టిబాబు,పి విజయ్, వాసవి క్లబ్ అధ్యక్షులు అనిల్ పాల్గొన్నారు.

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-చల్లపల్లి : తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం బలోపేతానికి ఉపాధ్యాయులు కషి చేయాలనియ ఎంఎల్ఎ మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. తెలుగు నాడు ఉపాధ్యాయగోడ పత్రిక, కేలండర్, డైరీ ని గురువారం మహాత్మా గాంధీ శతి వనం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అర్హత అనుభవం గల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలను ఆదరించాలని తల్లిదండ్రులను కోరారు. జిల్లా అధ్యక్షులు ఆర్.నరసింహారావు. తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా కమిటీ జనరల్ సెక్రటరీ పి. కష్ణ కుమారి, చల్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు మోర్ల రాంబాబు పాల్గొన్నారు

మినుము పంటలో సస్యరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-మోపిదేవి : మినుము పైరులో రైతులు అధిక దిగుబడుల సాధించాలంటే మేలైన యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చేపట్టాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల శాస్త్రవేత్తల బందం గురువారం మోపిదేవి మండలం లోని కప్తాను పాలెం గ్రామంలో రైతులతో కలిసి మినుము పైరును పరిశీలించారు డా.డి.సుధా రాణి, సస్యపోషణ శాస్త్రవేత్త డా.యం. వెంకటలక్ష్మి మినుము పంటలో ప్రస్తుత కాలంలో మినుము పంటలో పొగాకు లద్దె పురుగు ఉధతి అధికంగా గమినిస్తున్నామని, దీని నివారణకు వేప సంబంధిత మందులను పిచికారీ చేసుకోవాలని సూచించారు. తద్వారా తల్లి పురుగు గుడ్లు పెట్టకుండా, పెట్టిన గుడ్లు పొదగకుండా పిల్ల పురుగుల ఉధత్తి తగ్గించుకోవచ్చు అని తెలియచేసారు. పురుగు ఉధతి అధికంగా ఉన్నప్పుడు క్లోరాంట్రనిలిప్రోల్ 60 మి. లీ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రా. ఎకరానికి పిచికారీ చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-ఘంటసాల : కృషి విజ్ఞాన్ కేంద్రం, ఘంటశాల, పశుసంవర్ధక శాఖ, ఘంటశాల మండలం వారు కలిసి సంయుక్తంగా ఉచిత పశు వైద్య శిభిరం ను దేవరకోట గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కెవికె సమన్వయకర్త డా. డి.సుధా రాణి ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పాడి రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఘంటశాల మండల పశు వైద్యాధికారి డా.పిన్నమనేని మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఉచిత పశు వైద్య శిబిరాలను ఈ నెల 31 తో ముగియనున్నాయని పశు పోషకలు అందరూ ఉపయోగించు కోవాలని కోరారు.రైతులకు మినరల్ మిక్చర్, నట్టల నివారణ, వ్యాధి నిరోధక టీకాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో కెవికె శాస్త్రవేత్తలు జె.యశ్వంత్ కుమార్, డా.బి. నవీన్, సచివాలయ ఉద్యోగులు, రైతులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరం ప్రారంభిస్తున్న దృశ్యం

షెల్టర్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామ అవసరం నిమిత్తం శ్మశానాల నుంచి వచ్చు వారి స్నానాలకు షెల్టర్ కట్టుటకు గ్రామంలో స్థలం కేటాయించాలని విజయవాడ వాసవి మహిళా మండలి సభ్యులు, గ్రామస్తులు మండల రెవెన్యూ అధికారి డి రాజ్యలక్ష్మికి గురువారం అర్జీ అందించారు. అలాగే ఒక బస్ షెల్టర్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని వాసవి మహిళా మండలి వారు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ యక్కల మాధవి నాగరాజ్, వైస్ సర్పంచ్ పెన్నేరు నాంచారయ్య, వార్డు మెంబర్ యక్కల నాగరాజు వున్నారు.

విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి

ప్రజాశక్తి-కంకిపాడు : ప్రాథమిక స్థా యి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు విద్య రంగాన్ని ప్రక్షాళన చేసి, రేపటి అవసరాలకు తగినట్లుగా విద్యార్థులను తీర్చి దిద్దేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని కంకిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు, ప్రముఖ సోషల్ వర్కర్ యలమంచిలి కిషోర్ బాబు అన్నారు. తాజాగా ప్రతి శనివారం నో స్కూల్ బ్యాగ్ డే పాటించాలని నారా లోకేష్ ఆదేశాలు జారీ చేసిన విషయమై స్పందిస్తూ, ర్యాంకుల సాధనే లక్ష్యంగా సాగుతున్న బట్టి పట్టే చదువుల సంస్కతి వలన చిన్నారులు మానసికంగానే కాక శారీరకంగా కూడా తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మెరుగుపరచడం కోసం చదువుతో పాటు వివిధ ఆట పాటలు, కళలు, జీవన నైపుణ్యాలు వంటి సహ పాఠ్యాంశాలపై దష్టి పెట్టడం నారా లోకేష్ ప్రవేశపెట్టనున్న అత్యుత్తమ విద్యా సంస్కరణ అని కితాబిచ్చారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాయలంక మండలం బ్రహ్మానందపురం గ్రామంలో ఉన్న చర్చి వార్షిక వేడుకలకు అవనిగడ్డ నియోజకవర్గ టిడిపి నాయకులు పారిశ్రామి కవేత్త బొబ్బా గోవర్ధన్ రూ 5 వేల విరాళం అందజేశారు. గురువారం చర్చి వద్ద జరుగుతున్న వేడుకల్లో భాగంగా అన్న వితరణ కార్యక్రమంలో గోవర్ధన్ తరపున అవనిగడ్డ మాజీ జడ్పిటిసి కొల్లూరి వెంకటేశ్వరరావు ద్వారా కొల్లూరి ఇమ్మానియేల్‌కు ఈ నగదును చర్చి కార్యనిర్వాహక ప్రతినిధి గ్రామ పార్టీ అధ్యక్షుడు తానంకి చంటికి అందజేశారు.

మైనేని మృతి తీరని లోటు : కైలే

ప్రజాశక్తి-పమిడిముక్కల : విశ్రాంత ఉపాధ్యాయుడు మైనేని గంగాధరరావు ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతంగా తీర్చిదిద్దారని, ఆయన మృతి తీరని లోటని పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ అన్నారు. గురువారం పమిడిముక్కల మండలంలోని పైడికొండల పలెం గ్రామంలో ఇటీవల మరణించిన మైనేని గంగాధరరావు కుటుంబాన్ని ఎంఎల్ఏ పరామర్శించి ఆయన కుమారుడు మైనేని కోటేశ్వరావు ఓదార్చారు. అలాగే మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు ఎలమంచిలి గణేష్ కుమార్ ని పరామర్శించారు. అలాగే పైడికొండలపాలెం పెనుముచ్చ రమేష్ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, సొంటి వెంకటేశ్వరరావు, మామిడిపల్లి గ్రామ సర్పంచ్ ఆముదాలపల్లి సుబ్రహ్మణ్యం, వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఏనుగ మస్తాన్ రావు కొక్కిలిగడ్డ ఆనంద్, ముళ్లపూడి నాగార్జున, మన్నే కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాల కోసం సఫాయి కార్మికుల నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : ఖాళీ కడుపులతో రోగులకు సేవలు చేస్తున్నా పట్టించుకోకుండా సఫాయి కాంట్రాక్టర్ గత 2 నెలల నుండి జీతాలు చెల్లించకుండా తమతో పనులు చేయిస్తున్నాడని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యానియన్ శానిటేషన్ సఫాయి మహిళా కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం అన్నే నరసింహారావు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద ఏఐటియుసి అనుబంధ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యానియన్ శానిటేషన్ సఫాయి మహిళా కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు గూడపాటి ప్రకాష్‌బాబు, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణరావు, కార్యదర్శి చింతలూరి సత్యనారాయణలు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల కార్మికుల కాంట్రాక్టును చేస్తున్న కాంట్రాక్టర్ 2నెలల నుండి జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. 16వేలు జీతం ఇస్తామని చెప్పి పిఎఫ్‌లు కడుతున్నట్లు మోసం చేసి రూ.8వేలు మాత్రమే చెల్లిస్తున్నాడన్నారు. పిఎఫ్‌లు గత 3సం॥ల నుండి చెల్లిస్తున్నట్లు నమ్మబలికి కట్టకుండా మోసం చేస్తునట్లు తెలిపారు. తక్షణమే బకాయి ఉన్న 2నెలల జీతాలు ఇవ్వాలని, పిఎఫ్‌లను కట్టించి, రూ.18వేలు జీతాలు చెల్లించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వడ్డాది రమణమ్మ, కనుమూరి విజయలక్ష్మీ, వేల్పుల ధనలక్ష్మీ, మాతంగి మేరిమ్మ, దొండపాటి పద్మావతి, కోటేశ్వరమ్మ, థెరేజమ్మ, మణిమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

న్యాయవాదులు విధుల బహిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ న్యాయవాది బెజవాడ బిక్షమయ్య పై పోలీస్ ల అక్రమ చర్యలను ఖండిస్తూ నాలుగో రోజు గురువారం జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ పోలీస్ ల అక్రమ చర్యలను తూర్పర పట్టారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యలమంచి రాజేంద్ర ప్రసాద్, ఆరెపల్లి వెంకటేశ్వర్లు, ఏం ఆంజనేయులు, వి మధు, రావూరి ప్రసాద్, బసవయ్య, పూల నాగరాజు, కిషోర్, రామారావు, నరేష్, చిన్న గాంధీ, రాజశేఖర్, రవి, వెంకట గురువుల రాజు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఆసుపత్రి చీఫ్ సూపరింటెండెంట్‌గా శ్రీనివాస్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: రైల్వే హాస్పిటల్ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా షేక్ బాబర్ వలితో పాటు పలువురు వైద్యులు హాస్పిటల్ సిబ్బంది సూపరింటెండెంట్‌ను కలిసి పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆసుపత్రిలోని పలు విభాగాలను ఆయన పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైల్వే హాస్పిటల్‌కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడంతో పాటు అన్ని సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని శ్రీనివాస్ తెలిపారు.

హెల్మెట్‌ధారణపై అవగాహన

ప్రజాశక్తి-మైలవరం: హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చునని ఎసిపి ప్రసాదరావు అన్నారు. హెల్మెట్ దారుణపై గురువారం స్థానిక ఎల్బీఆర్ సీఈ కళాశాల నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ డి చంద్రశేఖర్, ఎస్సై కే సుధాకర్, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, పలువురు ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.

నందిగామలో ఆటోనగర్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామలో ఆటో నగర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ భారత్ మోటార్ మెకానికల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మెకానిక్ వర్కర్స్ గురువారం ప్రభుత్వ విప్ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య వినతిపత్రం అందజేశారు. నందిగామ ప్రెసిడెంట్ నీలం వెంకటయ్య, సెక్రెటరీ పఠాన్ బాజీ వైస్ ప్రెసిడెంట్ షేక్ ఖాజా, శ్రీనివాసరావు యూనియన్ నాయకులు సిపిఎం నాయకులు కరి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు కౌన్సిలర్ శాఖమూరి స్వర్ణలత, కాసర్ల లక్ష్మీ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సేంద్రీయ ఎరువుల వినియోగంపై అవగాపన

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-ఎ.కొండూరు: రైతులకు సేంద్రియ ఎరువుల వినియోగంపై పూర్తిస్థాయిలో అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశా ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఉపాధి హామీ చట్టం ద్వారా మంజూరైన యాపిల్ బేర్ (సీమ రేగి) తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటలలో సూక్ష్మ పోషకాల లోపాన్ని గుర్తించి సకాలంలో పోషకాలు ఇచ్చేలా రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. పొలం పిలుస్తుంది వంటి కార్యక్రమాలను ఉపయోగించుకోవాలన్నారు. రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాగించేలా వారికి చేయూత అందించాలన్నారు. ఉద్యానశాఖ తోటల్లో కూరగాయలు, చిరుధాన్యాలను అంతర పంటగా వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. ఉద్యాన పంటలు స్థానికంగానే అమ్ముకునే విధంగా స్థానిక మార్కెట్లను అభివృద్ధి చేయాలని సూచించారు. సీసీ రోడ్ల నిర్మాణ నాణ్యతపై పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. రహదారులతో పాటు రోడ్డుకు ఇరువైపులా డ్రైన్లు ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాము, తిరువూరు ఆర్డీవో కే.మాధురి, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీమరేగి పంటను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

'కోరమాండల్' ఆధ్వర్యంలో వైద్యశిబిరం

విజయవాడ: ప్రముఖ ఎరువుల సంస్థ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో హమాలీ కార్మికులు, వారి కుటుంబాల కోసం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. విజయవాడలోని ఈఎస్ ఐ హాస్పిటల్, రమేష్ హాస్పిటల్, సెంటర్ ఫర్ సైట్ హాస్పిటల్ సహకారంతో గుంటూరు జిల్లా తాడేపల్లిలోని కృష్ణకెనాల్ వద్ద వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 500 నుండి 600 మందికి వరకు ఉచిత వైద్య సేవలు పొందారు. జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, డెర్మటాలజి వంటి విభాగాలలో వైద్యులు వైద్యసేవలందించారు. ఈ సందర్భంగా కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ రీజనల్ బిజినెస్ హెడ్ కెయస్ఆర్ చక్రవర్తి మాట్లాడుతూ కంపెనీ కార్యకలాపాల విజయాన్ని నిర్ధారించడంలో ఉద్యోగుల పాత్రను నొక్కి చెబుతూ దాని శ్రామిక శక్తి, వారి కుటుంబాల ఆరోగ్యం, సంక్షేమానికి మద్దతు ఇవ్వడానికి కంపెనీ నిబద్ధతను నొక్కిచెప్పారు. జనరల్ మేనేజర్ శ్రీనివాస శర్మ మాట్లాడుతూ హమాలీ కార్మికులు, వారి కుటుంబాలు ముఖ్యంగా ఆరోగ్య పరంగా ఎదుర్కొంటున్న సవాళ్లను సంస్థ అర్థం చేసుకుంటుందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించడానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీజియం సచ్చిదానందరెడ్డి, లాజిస్టిక్స్ మేనేజర్ ప్రసాద్, హెచ్ఎర్ ప్రతినిధి సుధాకర్, గాయత్రి, ఆఫీసర్ రాగేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాభిని కలిసిన పేట మున్సిపల్ చైర్మన్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

విజయవాడ పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కార్యాలయంలో పట్టాభి ని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేటను స్వచ్ఛ జగ్గయ్యపేట గా మార్చుటకు, వేపల వాగు మరియు ఎర్ర కాలువ ప్రక్షాళన కొరకు ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయాలని, అలాగే డంపింగ్ యార్డ్‌లో ఉన్న లెగసి మొత్తాన్ని క్లియర్ చేయుటకు సహకరించాలని, జగ్గయ్యపేట పట్టణంలో వార్డులు పెరిగినందున చెత్త కలెక్షన్ కు కావాల్సిన డంపర్ బిన్ లు, ఎలక్ట్రికల్ ఆటోలు, పుష్ గార్డులు మొదలగునవి మరిన్ని ఏర్పాటు చేయాలని జగ్గయ్యపేట ను స్వచ్ఛ జగ్గయ్యపేట గా మార్చుటకు సహకరించాలని కోరారు.

గ్లోబల్ లైట్‌హౌస్‌లోకి సియట్ టైర్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రముఖ టైర్ తయారీదారు సియట్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం గ్లోబల్ లైట్‌హౌస్ నెట్‌వర్క్‌లో భాగంగా దాని చెన్నై ప్లాంట్ ద్వారా గుర్తింపు పొందడంతో ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించిందని సంస్థ చైర్మన్ అనంత్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక గౌరవాన్ని అందుకున్న మొట్టమొదటి టైర్ బ్రాండ్ సియట్. అన్నారు. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి టైర్ సౌకర్యమని, అటువంటి విశిష్టతను సాధించిన సియట్ యొక్క రెండవ సౌకర్యంగా గుర్తింపు పొందిందన్నారు. తమ చెన్నై ప్లాంట్‌ను డబ్ల్యుఈఎఫ్ లైట్‌హౌస్‌గా గుర్తించడం సియట్‌కి ఒక గొప్ప మైలురాయి అని, ఇది ఈ ప్రతిష్టాత్మక నెట్‌వర్క్‌లో చేరిన తమ రెండవ సౌకర్యాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు.

చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని వేదాద్రి గ్రామంలో పంచాయతి ఆఫీస్‌లో గురువారం మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో బార్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.శోభరాణి మహిళలకు సంబంధించిన చట్టాలపై, బాల్య వివాహాలు, కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడారి పేరయ్య, న్యాయవాదులు జగజీవన్ రావు, యమ్.ఆంజనేయులు, గోనెల వెంకటేశ్వర్లు, కే.ప్రతాపరెడ్డి, కే.రత్నబాబు, పి.రవికుమార్, గురువులు, పారా లీగల్ వాలంటీర్లు నరేష్, యమ్.మురళి, రవితేజ, యన్.నాగకుమారి పాల్గొన్నారు.

రేపు పలు గ్రామాలకు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి-గంపలగూడెం: ఒకటో తేదీ శనివారం పెనుగొలను ఊటుకూరు సబ్‌స్టేషన్ల పరిధిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలగనుందని ఆ శాఖ ఏఈ కొమ్ము వాసు తెలిపారు. దుందిరాల పాడు, తునికిపాడు, రాజవరం, పెనుగొలను, మేడూరు, చింతల నర్వ, జింకల పాలెం, ఊటుకూరు, నెమలి, కొనిజర్ల, ఉమ్మడి దేవరపల్లి, ఆర్లపాడు తదితర గ్రామాల్లో కొత్త లైన్ల ఏర్పాటు నేపథ్యంలో అంతరాయం ఉంటుందన్నారు. ఆయా గ్రామాల వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఏఈ కోరారు.

అంబులెన్సు ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని ముక్త్యాల గ్రామంలో కో హాన్స్ లైఫ్ సైన్సెస్ సహకారంతో సి ఎస్ ఆర్ నిధుల ద్వారా ముక్త్యాల గ్రామ ప్రజల అవసరం నిమిత్తం ఏర్పాటుచేసిన అంబులెన్సును గురువారం కోహెన్స్ ప్రతినిధులతో కలిసి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం చిన్న బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నబాబు మాట్లాడుతూ ప్రజలందరూ 108 సేవలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోహెన్స్ లైఫ్ సైన్సెస్ వైస్ ప్రెసిడెంట్ మురళీధర్, సీనియర్ జనరల్ హెచ్ఆర్ మేనేజర్ వెంకట్రావు, గ్రామ సర్పంచ్ షేక్ అస్మతూన్‌పాల్గొన్నారు.

మొక్కలు ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలోని చెరువు బజార్ లోని ఊర చెరువు పార్కులో సుమారు 40 మొక్కలను కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన నాయకులు పార్క్ లోని ధ్వంసమైన మొక్కలను పరిశీలించారు. అనంతరం పట్టణ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ధ్వంసానికి కారకులైన వారిని గుర్తించి, తిరిగి వాటి స్థానంలో కొత్త మొక్కలు ఏర్పాటు చేయాలని, పార్క్ కు భద్రత కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్ కొలగాని రాము మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్ కొలగాని రాము, కాశీ కిషోర్, మైనారిటీ నాయకులు షేక్ సత్తార్, కొ ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాబు, జనసేన నాయకులు కోసూరి ప్రహ్లాద్, ఆవాల భవానీ ప్రసాద్, బజారు సాయి, కాకర్ల లక్ష్మీ నారాయణ, మేడూరి వెంకటాద్రి (బబ్లూ), పోలంపల్లి బాలకోటి, అరవింద్ పాల్గొన్నారు.

నేడు ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-మైలవరం: ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్స్, ప్రజా సంఘాలు బలపరిచిన కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ (పిడిఎఫ్) అభ్యర్థిగా కె.ఎస్.లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయంలో ఆత్మీయ సమావేశం జరుగుతుందని పెన్షనర్స్ హోమ్ మైలవరం వారు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశం అనంతరం లక్ష్మణరావు రచించిన సైకాలజీ పుస్తకాన్ని ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.